


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 275 | బుధవారం 14 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3


## చంద్రబాబుతో భేటీ అయిన తమిళనాడు సీఎం విజయ్



సీఎం హోదాలో ఏపీకి తొలిసారి వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

తెలుగు గంగ, గోదావరి-కావేరి అనుసంధానంపై ఏపీ, తమిళనాడు సీఎంల చర్చలు

భేటీకి ముందు కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్

2లో

## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్

తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలు

క్యాట్ తీర్పుపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేసిన ఆమ్రపాలి

2లో



## ఓటములకు ఓటర్ల జాబితా కారణమా? రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు

గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న

గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి

ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య

2లో



## స్థానిక పోరుకు సిద్ధమవుతున్న ఏపీ..



ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల

గెజిట్ నోటిఫికేషన్ల తర్వాతే ప్రకటన అంటున్న ఎస్ఈసీ పునేఠా

50 శాతం పరిమితికి లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసిన ప్రభుత్వం

బీసీలకు 34 శాతం కోటా పెంపు ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు

ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

2లో

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. సంబంధిత ప్రభుత్వ శాఖలు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా మంగళవారం స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తమ సంసిద్ధతను తెలియజేసిన తర్వాత ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన తెలిపారు. నేడు ఆయన 20 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల



ఏపీ స్థానిక సమరం కూటమిలో సీట్ల సర్దుబాటుపై

# తీవ్ర కసరత్తు

- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల వేళ ఎన్డీయేలో జోరందుకున్న సీట్ల పంపకాల చర్చలు
- ముందుగా జనసేనతో డీల్ ఖరారు చేసి, ఆపై బీజేపీతో చర్చించాలని చంద్రబాబు నిర్ణయం
- తమ త్యాగాలకు గుర్తింపుగా తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరిన పవన్
- మంగళవారం రాత్రి సీఎం నివాసంలో టీడీపీ, జనసేన నేతల తుది భేటీ
- అక్టోబర్ 14న నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో చర్చల్లో పెరిగినవే

2లో

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై మంతనాలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మంగళవారం నాడు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతల మధ్య చర్చలు తారాస్థాయికి చేరాయి. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అక్టోబర్ 14న ఎన్నికల షెడ్యూల్

## స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం



బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారంటూ వైసీపీపై మంత్రి విమర్శలు

రిజర్వేషన్లతో పాటు పార్టీ టికెట్లతో 40 శాతం లక్ష్యం సాధిస్తామన్న కొల్లు రవీంద్ర

బీసీ నాయకత్వానికి రక్షణగా త్వరలో బీసీ రక్షణ చట్టం

గత ప్రభుత్వ నిర్ణయంతో 16,800 పదవులు కోల్పోయిన బీసీలు

గత వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు కోత విధించి వారిని రాజకీయంగా అణచివేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పిస్తూ వారికి

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?



- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

2లో



## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్.. పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం

వివిధ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవుల కాలపరిమితి పొడిగింపు

మరో రెండు నెలల పాటు పదవీకాలం పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు

సంక్షేమ, అభివృద్ధి పనుల కొనసాగింపు కోసమే ఈ నిర్ణయం అన్న ప్రభుత్వం

2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల పదవీకాలాన్ని మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పదవుల్లో

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతి రెడ్డి నియామకం.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతిరెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేసినందుకు స్వాతిరెడ్డిని సోషల్ మీడియా వేదికగా వైసీపీ వేధింపులకు గురి చేసింది. వ్యక్తిగత దూషణలకు పాల్పడి.. మానసికంగా వేధించింది. అయినప్పటికీ.. తాను నమ్మిన సిద్ధాంతాలను వదలకుండా టీడీపీ పార్టీలో సేవలందించిన స్వాతి రెడ్డి ధైర్యాన్ని మెచ్చి.. ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమెను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణపై సుప్రీంకోర్టు నోటీసులు

కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం

తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం

2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్

రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన

2లో

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయపరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి,



## మోదీ కేబినెట్‌కు ఎల్. మురుగన్ రాజీనామా..

రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన మురుగన్

తమిళనాడులో బీజేపీ బలోపేతమే లక్ష్యమని వెల్లడి

2029 లోక్‌సభ ఎన్నికల కోసం పార్టీని సిద్ధం చేస్తానన్న మురుగన్

ప్రధాని మోదీ తమిళనాడు పర్యటనతో స్ఫూర్తి పొందినట్లు ప్రకటన

2లో

కేంద్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ తన పదవులకు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి పదవితో పాటు, తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా ఆయన మంగళవారం రాజీనామా సమర్పించారు.



# ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

# స్థానిక పోరుకు సిద్ధమవుతున్న ఏపీ..

నిర్వహణపై చర్చించారు. సమావేశం అనంతరం పునేఠా మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోటీ చేసే అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని రాజకీయ పార్టీలు కోరినట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయడంతో సహా పలు కీలక సూచనలను పార్టీల ప్రతినిధులు తమకు అందజేశారని పునేఠా వివరించారు.

**50% కోటాకు లోబడే రిజర్వేషన్లు** రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఛైర్‌పర్సన్ పదవులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల కేటాయింపులో భాగంగా మంగళగిరి–తాడేపల్లి మేయర్ పదవిని ఎస్టీకి, కర్నూలు (మహిళ), రాజమహేంద్రవరం (జనరల్) పదవులను ఎస్సీలకు కేటాయించారు. కాకినాడ (మహిళ), మచిలీపట్నం (మహిళ), ఏలూరు (జనరల్), అనంతపురం (జనరల్), చిత్తూరు (జనరల్) మేయర్ స్థానాలను బీసీలకు రిజర్వ్ చేశారు.విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మేయర్ పదవులను మహిళా (జనరల్) కేటగిరీ కింద రిజర్వ్ చేశారు. తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు మేయర్ స్థానాలు అన్‌రిజర్వ్‌డ్‌గా మిగిలాయి. రాష్ట్రంలోని 13 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళలకు సీట్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్ పి. సంపత్ కుమార్ అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు.

**కోర్టు తీర్పులతో మారిన సమీకరణాలు** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేయడంతో, మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికే పరిమితం చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని హైకోర్టు అక్టోబర్ 1న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా ప్రభుత్వానికి నిరాశే ఎదురైంది. అక్టోబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. బీసీ కోటాను పెంచడానికి ప్రభుత్వం ఆధారపడిన డేటా, ముఖ్యంగా 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే'పై అత్యున్నత న్యాయస్థానం సందేహాలు వ్యక్తం చేసింది. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచుతామని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక హామీ ఇచ్చింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆగస్టు 18న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అయితే, కోర్టు తీర్పుల నేపథ్యంలో ఈ హామీ అమలుకు ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం 50 శాతం పరిమితికి లోబడే ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడంతో, ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు తొలగిపోయాయి. ఎస్ఈసీ అధికారిక ప్రకటన కోసం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం:

భరోసా ఇస్తోందని రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల నాయకత్వానికి తగిన రక్షణ కల్పించేలా త్వరలోనే 'బీసీ రక్షణ చట్టం' తీసుకురానున్నట్లు ఆయన కీలక ప్రకటన చేశారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. నాడు ఎన్టీ రామారావు.. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచారని వివరించారు. అయితే, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం, బీసీలు టీడీపీకి అండగా ఉన్నారనే అక్కసుతోనే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. కావాలనే తమ అనుయాయులతో కోర్టుల్లో కేసులు వేయించి, సరైన వాదనలు వినిపించకుండా బీసీలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 16,800 మంది బీసీలు చట్టబద్ధంగా దక్కాల్సిన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించారని, దీని కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. న్యాయస్థానాల పరిమితులకు లోబడి రిజర్వేషన్లు ఖరారు చేసినప్పటికీ, పార్టీల పరంగా బీసీలకు అత్యధిక సంఖ్యలో టికెట్లు కేటాయించడం ద్వారా మొత్తం ప్రాతినిధ్యం 40 శాతానికి పైగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి బీసీ అగ్రనేతలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు, తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి వారి హత్యలకు కారణమై బీసీ నాయకత్వాన్ని అణచివేయాలని వైసీపీ ప్రయత్నించిందని మంత్రి ధ్వజమెత్తారు. ఇటువంటి దాడుల నుంచి బీసీ నేతలను సంరక్షించేందుకు నారా లోకేశ్ ఆధ్వర్యంలో బీసీ రక్షణ చట్టం ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే దానికి చట్టబద్ధత కల్పిస్తామని స్పష్టం చేశారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మత్స్యకారులకు వ్యతిరేకమైన జీవో 217 రద్దు, గీత, చేనేత కార్మికులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో వారిని ఆదుకుంటున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, పెట్టుబడులను అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని, ప్రజలు వాటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్.. పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం

ఉన్నవారు తమ విధుల్లో కొనసాగనున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరమైన అభివృద్ధి పనుల అమలుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాటిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పదవుల్లో ఉన్న నేతల పనితీరు, శాఖల మధ్య సమన్వయం ఆధారంగా ఈ పొడిగింపు వర్తిస్తుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పొడిగింపు కాలంలో ప్రజాసేవలో మరింత చురుగ్గా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ పొడిగింపుతో అభివృద్ధి పనుల కొనసాగింపునకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

# నిరసనకారులను విడదీసే కుట్ర..

కేంద్ర ప్రభుత్వం నిరసనకారుల మధ్య విభేదాలు సృష్టించి, వారి ఐక్యతను దెబ్బతీసేందుకు 'విభజించి పాలించు' అనే కుట్రపూరిత వ్యూహాన్ని అమలు చేస్తోందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాన్ని నీరుగార్చేందుకు, వివిధ నిరసన బృందాల పట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ వారి మధ్య అపనమ్మకాన్ని, అనుమానాలను రేకెత్తిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో సీజేపీ నిరసనకు అనుమతి లభించినప్పుడు, కొందరు తమను బీజేపీ అనుకూల వ్యక్తులు

# ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ..

భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

**అసలు వివాదం ఏంటి?** 2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది.

**ఏడీఆర్ అభ్యంతరాలేంటి?** సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది.

**ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్** ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు. ఈ అధికారాలను సీఈసీ ఒక్కరే వినియోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనా సుప్రీంకోర్టు స్పందన కోరింది.

**సీఈసీ నియామక చట్టంపైనా భేదాభిప్రాయం** 2023 చట్టంలో సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది.సెప్టెంబర్ 23న ఈ అంశంపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడగా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఇందులో రాజ్యాంగపరమైన కీలక ప్రశ్నలు ఉన్నాయని పేర్కొని విస్తృత ధర్మాసనానికి పంపాలని సూచించారు.దీంతో ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలించేందుకు కేసు పత్రాలను సీజేఐ సూర్యకాంత్ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఆదేశించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న 2023 చట్టం ప్రకారం, నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. అంతకుముందు, 2023 మార్చిలో అనూప్ బరణ్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఏర్పాటులో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలని పేర్కొంది. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన న్యాయపరమైన రక్షణ, వారి అధికారాల వినియోగం, నియామక విధానం వంటి అంశాలు ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. ఈ పిటిషన్లపై వెలువడే తీర్పులు ఎన్నికల సంఘం స్వతంత్రత, జవాబుదారీతనానికి సంబంధించిన చర్చలో కీలకంగా మారనున్నాయి.

# మోదీ కేబినెట్‌కు ఎల్. మురుగన్ రాజీనామా..

తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీని సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసినట్లు మురుగన్ వెల్లడించారు. "తమిళనాడుకు వెళ్లి పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేయాలన్న నా ఆకాంక్షను ప్రధాని మోదీకి లేఖ ద్వారా తెలియజేశాను. మంత్రిగా నా బాధ్యతల నుంచి, రాజ్యసభ సభ్యత్వం నుంచి నన్ను విముక్తుడిని చేయాలని కోరాను" అని ఆయన వివరించారు. ఇటీవల ప్రధాని మోదీ తమిళనాడు పర్యటనకు వచ్చినప్పుడు ప్రజల నుంచి లభించిన అపూర్వ ఆదరణ, ఉత్సాహం చూశాక తన నిర్ణయం మరింత బలపడిందని ఆయన పేర్కొన్నారు.తమిళనాడులోని ప్రతి గ్రామం, ప్రతి వీధిలో పర్యటించి ప్రజలను, పార్టీ కార్యకర్తలను కలుస్తానని, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఉనికిని విస్తరింపజేస్తానని మురుగన్ తన లేఖలో పేర్కొన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పార్టీకి మెరుగైన ఫలితాలు అందించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. త్వరలో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చనే ఊహాగానాల మధ్య మురుగన్ రాజీనామా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

**సాధారణ కార్యకర్తకు దక్కిన గౌరవం** ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీకి మురుగన్ కృతజ్ఞతలు తెలిపారు. తనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాదని, తమిళనాడులోని ఓ కుగ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించానని గుర్తు చేసుకున్నారు. తన తల్లిదండ్రులు రోజువారీ కూలీలుగా, పశువుల కాపరులుగా పనిచేశారని, అలాంటిది వారి కుమారుడిగా తాను కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తానని ఎన్నడూ ఊహించలేదని అన్నారు. కళాశాల రోజుల్లోనే ఏబీవీపీలో చేరి, గత మూడు దశాబ్దాలుగా ఏబీవీపీ, బీజేపీల్లో నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. జాతీయ ఎస్సీ కమిషన్ వైస్–ఛైర్మన్‌గా, రాజ్యసభ సభ్యుడిగా తనకు దక్కిన అవకాశాలను ఆయన స్మరించుకున్నారు. 2021 జులైలో ఆయన కేంద్ర మంత్రిమండలిలో చేరారు. కాశీ తమిళ్ సంగమం, పార్లమెంటులో సెంగోల్ ఏర్పాటు వంటి కార్యక్రమాలతో తమిళ వారసత్వానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపునిచ్చిందని కొనియాడారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే సందేశాన్ని తమిళనాడు ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత పటిష్ఠం చేస్తానని మురుగన్ ధీమా వ్యక్తం చేశారు.

# హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. "కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏపీ స్థానిక సమరం: కూటమిలో సీట్ల సర్దుబాటుపై తీవ్ర కసరత్తు..

వెలువడవచ్చన్న అంచనాల నేపథ్యంలో, ఆ లోపే పంపకాలను పూర్తి చేసి ఐక్యంగా బరిలోకి దిగాలని కూటమి భావిస్తోంది.ఈ క్రమంలో భాగంగా నేడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. రెండు రోజుల్లో వీరి మధ్య ఇది రెండో దఫా చర్చలు కావడం గమనార్హం. అయితే, బీజేపీతో చర్చలను కొలిక్కితెచ్చే ముందు, జనసేనకు కేటాయించాల్సిన సీట్లపై ఒక స్పష్టతకు రావాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం, పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు నేరుగా జనసేన కార్యాలయానికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.తాజా సమాచారం ప్రకారం, మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో టీడీపీ, జనసేన నేతలు మరోసారి భేటీ కానున్నారు. ఈ సమావేశంలోనే సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యమైన నగరపాలక సంస్థల మేయర్ అభ్యర్థుల ఎంపికపైనా ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేన, బీజేపీలు తమ బలాబలాల ఆధారంగా ఆశిస్తున్న స్థానాల జాబితాను చంద్రబాబుకు అందజేశాయి. పార్టీల గెలుపు అవకాశాలను బట్టి సీట్ల కేటాయింపు ఉంటుందని కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత వారం కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య సీట్ల పంపకాలు, ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.ఈ చర్చల నేపథ్యంలో, అక్టోబర్ 11న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కూటమి ఏర్పాటు, విజయం కోసం జనసేన, జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపుగా మిత్రధర్మాన్ని అనుసరించి స్థానిక సంస్థల్లో తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. "2024 ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాం. ఇప్పుడు జరగబోయే స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. 2014లో కూడా జనసైనికులు త్యాగాలు చేశారని పవన్ తెలిపారు. "2014లో కూటమికి మద్దతుగా నిలిచినప్పుడు ఒక్క జనసైనికుడు కూడా పదవి ఆశించలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని నిస్వార్థంగా పనిచేశారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి పార్టీ కోసం, కూటమి కోసం ఎన్నో త్యాగాలు చేశారు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ శ్రేణులకు న్యాయం జరగాలనే సంకేతాన్ని పవన్ బలంగా పంపారు. దీంతో సర్దుబాటు ప్రక్రియలో జనసేన డిమాండ్లకు ఎలాంటి ప్రాధాన్యం లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# చంద్రబాబుతో భేటీ అయిన తమిళనాడు సీఎం విజయ్

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య కీలకమైన అంతర్రాష్ట్ర జల పంపకాలపై చర్చించేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో చెన్నై నగరానికి తాగునీరు అందించే తెలుగు గంగ ప్రాజెక్టు కింద కృష్ణా జలాల విడుదల, ప్రతిపాదిత గోదావరి–కృష్ణా–కావేరి నదుల అనుసంధానం వంటి అంశాలపై ఇరువురు నేతలు ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది తమిళనాడుకు కేటాయించిన నీటిలో చాలా తక్కువ వాటా మాత్రమే అందడంతో, నీటి విడుదలపై చర్చించేందుకు ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.ఈ సమావేశంలో ఏపీ తరఫున మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు తమిళనాడు సీఎం విజయ్‌కు పరిచయం చేశారు. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్, నేరుగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాత్రికి జరగనున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకల్లో పాల్గొని, అనంతరం ఆయన చెన్నైకి తిరిగి వెళ్లనున్నారు.

# ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తన క్యాడర్ కేటాయింపు వివాదంపై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. దీంతో ఆమె క్యాడర్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠ కొనసాగుతోంది.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్, ఆమెను ఏపీకి కేటాయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయడంతో పాటు, తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, క్యాట్ వెలువరించిన ఈ తీర్పుపై తెలంగాణ హైకోర్టు గతంలో స్టే విధించింది. దీంతో క్యాట్ ఆదేశాల అమలు నిలిచిపోయింది. హైకోర్టు ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి ఉన్నత న్యాయస్థానంలోనే మరో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. హైకోర్టు వెలువరించే తుది తీర్పుతో ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపు వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఓటములకు ఓటర్ల జాబితా కారణమా?: రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. "గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు" అని ఆయన గుర్తుచేశారు. "రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది" అని అమిత్ షా ఎత్తి చూపారు. ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. "దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి" అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీ–ఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# నంద్యాల ఆటోనగర్ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) ద్వారా రూ. 18 కోట్లతో మౌలిక వసతుల పనులకు ఘనంగా శంకుస్థాపన**

**రహదారులు, సెంట్రల్ మీడియన్, ఎల్ఈడీ లైటింగ్, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ సమగ్ర ప్రగతితో పాటు పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాల ఆధునీకరణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . మంగళవారం నంద్యాల ఆటోనగర్ పరిధిలో 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద రూ. 18.00 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి ఫరూక్ ఘనంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఆటోనగర్ను ఆధునిక హంగులతో, వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన తారు/సీసీ రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రత కోసం సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు, రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ (వీధి దీపాలు), పర్యావరణ పరిరక్షణ, ఆహ్లాదం కోసం పార్కుల ఆధునీకరణ, సుందరీకరణ పనులుచేపట్టనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా పనులు వేగవంతంగా, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పూర్తవుతాయని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఫరూక్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు, ఆటోనగర్ కార్మికులకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్ , పబ్బతి వేణు, ఉడుమాల్పురం కళ్యాణ్, లోకేష్, గఫార్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులతో డోన్‌కు కొత్త రూపు : కోట్ల




**పాత బస్టాండ్ వద్ద సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన**

**డోన్, అక్టోబర్ 13 (నంది పత్రిక):** డోన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రూ.21 కోట్ల వ్యయంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నాబీ) పథకం కింద చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభించారు.

**పట్టణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత**డోన్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో పట్టణంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు రహదారుల నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రూ.21 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడనుంది.

**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు**

రోడ్ల నిర్మాణ పనులు పూర్తయితే పట్టణ ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వాహనదారులు, వ్యాపారులు, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది. రహదారుల అభివృద్ధి వల్ల పట్టణంలో రాకపోకలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు స్థానికంగా వ్యాపార కార్యకలాపాలకు కూడా అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి.

**అభివృద్ధి దిశగా డోన్ పట్టణం** డోన్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ పనులు కీలకంగా నిలవనున్నాయి. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పట్టణ ప్రగతికి ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో రూ.21 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు పట్టణ అభివృద్ధికి మరింత ఊతమివ్వనున్నాయి. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తయి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, సినియర్ నాయకులు కొట్రికే ఫణి రాజ్, పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, దస్తగిరి టీ డి పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నంద్యాల న్యాయవాదులు కృషి చేయాలి




**ఎన్ .ఎం.డి.ఫిరోజ్"**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 ( నంది పత్రిక )**

నంద్యాల పట్టణంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఫరూక్ భారీ మెజారిటీతో విజయం సాధించడంలో న్యాయవాదుల సహకారం కీలకమన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ కోర్టుల మంజూరు, సిబ్బంది నియామకం వంటి చర్యలు న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరమన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు అంశం త్వరలో పూర్తి కానుందని ఫిరోజ్ తెలిపారు. ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడంతో పాటు, వైసీపీ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను ఎండకడుతూ పార్టీ బలోపేతానికి న్యాయవాదులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని నాయకులు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎన్ఎండీ ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామ చంద్రరావు, మార్క్ ఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, హుస్సేన్ భాష, ఖలీల్, బాబు,ప్రసాద్ రెడ్డి, గొల్ల జయకృష్ణ,నటరాజ రావు, మద్దిలేటి,సాయిరాం రాయల్,బాలహాజీ మరియు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రైతులు,యువత, ప్రజలు బాగుండాలి.

**శ్రీ కాళికాంబ అమ్మవారికి వట్టి వేర్ల తో అలంకారం.**

**కమిటీ మెంబర్ వసుంధరా దేవి సేవలు ప్రశంసనీయం.**




**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 ( నంది పత్రిక )** దసరా శరన్నవరాత్రులు వివిధ ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారు.ప్రధానంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయాల్లో అమ్మవారు రోజు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారు.నంద్యాల కోట వీధిలో వెలిసిన శ్రీ కాళికాంబా చంద్రశేఖర్ స్వామి దేవాలయంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారిని వట్టి వేర్ల తో చేసిన అలంకారం భక్తులను ఆకట్టుకుంది.వట్టి వేర్ల తో అలంకారం వల్ల ఉపయోగాలను కాళీ మాత సేవా సమాజం కమిటీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఏలినో ప్రభావంతో వర్షాలు పడక అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వేద పండితులు,పురాణాల్లో శాస్త్రం ప్రకారం అమ్మవారు చల్లగా ఉంటే వర్షాలు కురిసి రైతులు,యువత ,ప్రజలు సంతోషంగా ఉంటారని దసరా నవరాత్రుల సందర్భంగా అలంకారం చేశామన్నారు.దేవాలయ ఈఓ తో పాటు దేవస్థానం కమిటీ మెంబర్ వసుంధరా దేవి సహకారంతో అలంకారం కు సహకరించారని అన్నారు.దసరా నవరాత్రుల ప్రతిరోజు వసుంధరా దేవి క్రమం తప్పకుండా దేవాలయంలో ఏర్పాట్లతో పాటు పల్లకి సేవ,గ్రామోత్సవం,దేవాలయంలో సౌకర్యాలు,భక్తులు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి రోజు జరిగే కార్యక్రమం విజయవంతం లో డైరెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.దేవాలయంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందు ఉండి పరిష్కరిస్తుందని అన్నారు.దేవాలయంలో చిన్న,చిన్న ఆర్థిక సహాయం అడిగినా ఆలోచించకుండా వెంటనే ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు.దసరా నవరాత్రుల అందరూ సహాయ సహకారాలు అందిస్తుండడం వల్ల అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయి అన్నారు.

# రూ. 13.50 కోట్లతో నందమూరి నగర్, వైఎస్సార్ నగర్‌లలో అభివృద్ధి పనులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన

**హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) ద్వారా అధునాతన మౌలిక సదుపాయాల కల్పన**

**రహదారులు, సెంట్రల్ మీడియన్, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత**



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 (నంది పత్రిక )** నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద సుమారు రూ. 13.50 కోట్ల వ్యయంతో నందమూరి నగర్ మరియు వైఎస్సార్ నగర్ పరిధిలో చేపట్టనున్న పలు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రివర్యులు ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణవాసులకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ మరియు అందాన్ని పెంచేలా సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు ప్రజల భద్రత, రాత్రి వేళల్లో రాకపోకల సౌలభ్యం కోసం సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ, ప్రజలు ఆహ్లాదకర వాతావరణం పొందేందుకు అధునాతన పార్కుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్ , ప్రసాద్ రెడ్డి, గోవిందు నాయుడు , మాజీ కౌన్సిలర్ నాగార్జున, పద్మ, నారాయణ, సురేష్ రెడ్డి, కొమ్ము శ్రీహరి, సురేష్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ నాగభూషణం రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బండి ఆత్మకూరు మండలంలో మూడవరోజు శరన్నవరాత్రులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 13:** బండి ఆత్మకూరు మండలంలో దసరా పండుగ సందర్భంగా మూడవరోజు శరన్నవరాత్రులు కార్యక్రమాలు జరిగాయి. మండల పరిధిలో ఉన్న గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో వినాయకునికి ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి అమ్మవార్లకు అభిషేకం నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అమ్మవారి అలంకారం అర్చన నవగ్రహ మండపారాధన మహా మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన ఉభయదాతలు కోరకంచి శంకర్, శంకరమ్మ పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ధర్మ కర్తల మండలి సభ్యులు, అర్చకులు భాస్కర శర్మ ,సురేష్ శర్మ , భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. బండి ఆత్మకూరు లోని జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని అన్నపూర్ణాదేవి గా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అన్నపూర్ణ దేవికి పూజలు నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి ఆలయంలో కూడా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నదుల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు

**నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు**

**అపరిశుభ్రతతో ప్రజారోగ్యానికి ముప్పు**

**కర్నూల్ సిటీ నందిపత్రిక** నదులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నగర ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం కేసీ కెనాల్‌లోని వినాయక ఘాట్, రాజ్‌విహార్, వై. జంక్షన్, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చెత్తను ఇష్టానుసారంగా పడేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. నదులు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, ఈగలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహం లేని నేపథ్యంలో, నిల్వ ఉన్న నీటిలో చెత్తాచెదారం వేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలు, రోడ్ల పక్కన, నదులు, కాలువల్లో చెత్త వేస్తూ పరిసరాలను కలుషితం చేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ తరహా చర్యలను పర్యవేక్షించేందుకు కెమెరాలు ఉన్నాయని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఫరుక్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



## సయ్యద్ ఇస్మాయిల్‌ను పరామర్శించిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఇస్మాయిల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మురళీకృష్ణ వివరాల్లోకి వెళితే కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు రూరల్ మండల పరిధిలోని గొందిపర్ల గ్రామానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న పరిగెల మురళీకృష్ణ వెంటనే స్పందించి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సయ్యద్ ఇస్మాయిల్ ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని సయ్యద్ ఇస్మాయిల్ కి మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.



## బేతంచెర్ల అమ్మవారి శాలలో జ్ఞానోత్సవ కార్యక్రమం.

**రామాయణం-మహా భాగవతం-వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్రలపై ఆర్య వైశ్య విద్యార్థులకు పరీక్షలు. నిర్వహించిన బేతంచెర్ల మండల ఆర్య వైశ్య సంఘం.**



**బేతంచెర్ల అక్టోబర్ 13 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా శరన్నవ రాత్రులులో భాగంగా, బేతంచర్ల అమ్మవారి శాలయందు జ్ఞానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో 5 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువు కుంటున్న మండల స్థాయి ఆర్య వైశ్య విద్యార్థిని,విద్యార్థులకు రామాయణం,మహా భారతం,శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ చరిత్ర మొదలగు వాటిపై పోటీ పరీక్షలు మంగళవారం నిర్వహించడం జరిగింది.అనుముల అభిమన్య గుప్తావీరి భార్య అనుముల విజయలక్ష్మి మరియు శ్రీ రాజా,శ్రీరామ్ ల ఆర్థిక సహాయంతో జరిగిన ఈ కార్యక్రమంలో, సుమారు 40 మంది ఆర్య వైశ్య విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. పోటీ పరీక్షలలో గెలుపొందిన వారికి,శనివారం అనగా 17-10- 2026 సాయంత్రం 7 గంటలకు బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు మట్టా రాజేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కుప్ప శ్రీనివాసులు, కోశాధికారి బచ్చు లక్ష్మీనారాయణ,గౌరవ అధ్యక్షులు కందగడ్డల జనార్ధన్ సలహా సంఘం సభ్యులు కొప్పురపు శేష మోహన్,సురేష్ మరియు కమిటీ సభ్యులు కందగడ్డల కిషోర్,అనుముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## నెమళ్ల కుంట చెంచు కాలనీలో పైపులైన్ పనులు ప్రారంభం

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 13:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్లకుంట చెంచు కాలనీలో పైపులైన్ ఏర్పాటులకు గాను మంగళవారం పనులను ప్రారంభించారు. చెంచు కాలనీలో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైను ఏర్పాటుతోపాటు ఇంటింటికి పులాయి కనెక్షన్ ఇచ్చేందుకు గాను పైపులైను నిర్మాణానికి పూనుకున్నారు. కాలనీలో కొత్తగా పైపులైను మంజూరు చేయించినందుకు గాను కాలనీవాసులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కే లింగారెడ్డి, సంఘీపెద్దన్న నందలయ్య, రుద్రప్ప, కాలనీవాసులతో పాటు అధికారులు పాల్గొన్నారు.



## గఫూర్ దంపతులను పరామర్శించిన సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు

**కుమారుడు కిరణ్ మృతిపై ప్రగాఢ సంతాపం**

**డోన్:నంది పత్రిక అక్టోబర్ 13** కర్నూలు మాజీ ఎమ్మెల్యే, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, సీఐటీయూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు, సీనియర్ న్యాయవాది పి. నిర్మల దంపతుల కుమారుడు పి.వి. కిరణ్ అమెరికాలోని కాలిఫోర్నియాలో గుండెపోటుతో మృతి చెందడంపై డోన్‌కు చెందిన సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కిరణ్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద ఘటన తమను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మంగళవారం కర్నూలులోని గఫూర్ నివాసానికి వెళ్లిన యూటీఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షుడు ఎన్. నరసింహుడు, సీపీఎం సీనియర్ నాయకుడు జి. కొండయ్య, సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి. శివరాం, మండల కో-కన్వీనర్ బి. నాగమద్దయ్య తదితర నాయకులు గఫూర్, నిర్మల దంపతులను పరామర్శించారు. కిరణ్ మృతిపై తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే కిరణ్ మృతి చెందడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. కుమారుడిని కోల్పోయిన గఫూర్, నిర్మల దంపతుల బాధను మాటల్లో వర్ణించలేమని, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ఆ కుటుంబానికి భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు.



## దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కోడుమూరు వైఎస్ఆర్సిపి నాయకులు యాపదిన్నె మద్దిలేటి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** దసరా శరన్నవరాత్రో త్సవాలు ఆదివారం మండలంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆయా ఆలయాల్లోని శ్రీకాళికాదేవి, శ్రీవల్లెలాంబదేవి, కన్యకా పరమేశ్వరీ, చౌడేశ్వరీ దేవి అమ్మవార్లను వెండికవచ, బాల త్రిపుర సుందరి దేవి, ఆదిలక్ష్మి దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహిం చారు. పట్టణంలోని హంద్రీనది ఒడ్డున వెలసిన శ్రీవల్లెలాంబదేవికి ఆదివారం రాత్రి వైఎస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్రెడ్డి దంపతులు, నాయకులు యాపదిన్నె మద్దిలేటి, ముడుమలగుర్తి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ఆవరణలో పెద్దబోయగేరి యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు విజయ్కుమార్రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రమేష్నాయుడు, నాయకులు మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, హనుమంతు, కట్టెల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.20 వేల విరాళం

**విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఏఈ నాగరాజు గౌడ్‌కు ఘన సన్మానం**



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 13** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఏఈ నాగరాజు గౌడ్‌ను నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన సుజాతమ్మ మాలధారణలో భాగంగా శ్రీ కొండపేట రేణుక ఎల్లమాంబేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందవరం చౌడేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి, అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో ప్రసాద వితరణ కార్యక్రమానికి, ఆలయ గోపుర నిర్మాణానికి రూ.20 వేల నగదును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, వడ్డెర సుజాతమ్మ కుమార్తె అఖిలాండేశ్వరికి కేంద్ర ప్రభుత్వ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా ఉద్యోగం లభించడంతో అమ్మవారికి మొక్కుబడిగా రూ.20 వేల నగదును సమర్పించినట్లు తెలిపారు. కుమార్తెకు ఉద్యోగం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.వడ్డెర సుజాతమ్మ గత 20 సంవత్సరాలుగా అమ్మవారి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలోనూ తనవంతు పాత్ర పోషిస్తున్నారని నాగరాజు గౌడ్ వివరించారు. ఆలయ నవరాత్రి ఉత్సవాలకు ప్రసాద వితరణ, గోపుర నిర్మాణం కోసం విరాళం అందించడం అభినందనీయమన్నారు. దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తులు తమవంతు సహకారం అందించడం వల్ల ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అమ్మవారి సేవలో భాగంగా సుజాతమ్మ అందించిన విరాళం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త యూపీ శివ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

**300 మంది పేదలకు అన్నదానం చేసిన ఆపద్బాంధవుడు**

**రాయలసీమ ముద్దుబిడ్డ శివప్రసాద్ రెడ్డి**



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 ( నంది పత్రిక )** రాయలసీమ ముద్దుబిడ్డ, ప్రముఖ పారిశ్రామికవేత్త యూపీ శివ ప్రసాద్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రదీప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది నిరాశ్రయులకు, పేదలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రదీప్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, ఆపదలో ఉన్న పేదలకు తన వంతు సహాయం అందించడంలో యూపీ శివ ప్రసాద్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పేదలకు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా ఆయన సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా, పేదలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడం అభినందనీయమని ప్రదీప్ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యూపీ శివ ప్రసాద్ రెడ్డి వంటి దాతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, ఆయన స్ఫూర్తితో మరింత మంది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు మరింత అండగా నిలవాలని విద్యార్థి, ప్రజా, గిరిజన సంఘాల ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాత్రికేయులు రఫీ,నాగేంద్ర, మల్లేష్ నాయక్,పవన్, శివ రాము ,మజీద్, దాస్, నాగరాజు సాయి, ఇమ్రాన్ ,అభియూపీ శివ ప్రసాద్ రెడ్డి గారి అభిమానులు జాకీర్ సోహెల్ మదర్ తదితరులు పాల్గొన్నారు



## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**బీసీల రాజకీయ సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత స్థానిక సంస్థల ఎలక్షన్లలో 34% కంటే ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయింపు**

**కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం, సామాజికంగా, రాజకీయంగా వారి అభ్యున్నతికి కృషి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీసీ సమావేశంలో గుడిసె ఆది కృష్ణమ్మ , పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల ప్రాధాన్యత, బీసీల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతు , స్థానిక సంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదులని, గ్రామస్థాయి పాలనలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించడం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు మరింత బలోపేతమవుతాయని తెలిపారు. బీసీల హక్కుల పరిరక్షణ, రాజకీయ సాధికారత, సామాజిక అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు సమిష్టి కృషి చేయాలి బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు విస్తరించడం, స్థానిక పాలనలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడం, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. బీసీలకు తగిన గుర్తింపు, గౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం లభించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.బీసీల సంక్షేమం, అభ్యున్నతి, హక్కుల పరిరక్షణకు కట్టుబాటుతో పనిచేస్తూ, స్థానిక సంస్థల్లో వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, పత్తికొండ నియోజకవర్గ అబ్జర్వర్ పోలన్న , సభ అధ్యక్షులు నబీసాబ్, వెంకటరాముడు, మాజీ జడ్పీటీసీ లు,ఎంపీపీ లు,, మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని వీఆర్ఏల నిరసన

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 13:** బండి ఆత్మకూరు మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్నమైన రీతిలో నిరసన తెలిపారు. గ్రామ రెవెన్యూ నాయకులు చేస్తున్న నిరసన కార్యక్రమం 28వ రోజుకు చేరుకుంది. తమ సమస్యల పరిష్కారంలో పాలక పక్షం ఏమాత్రం దృష్టి సారించడం లేదని విచారం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామని గ్రామ రెవెన్యూ సహాయకులు స్పష్టం చేశారు.



నంది పత్రిక
14 బుధవారం అక్టోర్‌బర్ 2026

# టీడీపీ, కమ్యూనిస్టు పార్టీలకు షాక్.. వైఎస్సార్‌సీపీలోకి పలువురి చేరిక!





## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్న ఎద్దుపెంట గ్రామ నాయకులు, కార్యకర్తలు

**డోన్, అక్టోబర్ 13 నంది పత్రిక** డోన్ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పలువురు నాయకులు, కార్యకర్తలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా డోన్ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఆర్థిక శాఖ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎద్దుపెంట గ్రామపంచాయతీకి చెందిన పలువురు టీడీపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ నిరంతరం కృషి చేస్తోందని, గ్రామస్థాయిలో పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలు నిదర్శనమని పేర్కొన్నారు.

**బుగ్గన అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితులై..** ఎద్దుపెంట గ్రామపంచాయతీకి చెందిన ఎస్. పెద్దయ్య కుమారుడు ఎస్. కృష్ణ, కుమ్మరి నర్సయ్య, బంగారు లక్ష్మన్న, టీ. సురేష్, సంగాల గోరంట్ల, సిరి రామకృష్ణ, వెంకటరాముడు, జయరాం, నాగార్జునప్ప కుమారుడు బి. సంజప్పతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీ, కమ్యూనిస్టు పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హయాంలో రాష్ట్రంతో పాటు డోన్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన కృషి తమను ఆకర్షించిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ రంగాల్లో అభివృద్ధికి ఆయన ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొంటూ, ఆయన నాయకత్వంపై విశ్వాసంతో వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి వసతులు, విద్యా సంస్థలు, ఆరోగ్య సేవల అభివృద్ధికి గతంలో చేపట్టిన చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారు తెలిపారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం** వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

ఈ చేరికలతో ఎద్దుపెంట గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకలాపాలకు మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

**పలువురు వైఎస్సార్‌సీపీ నాయకుల హాజరు** ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బద్దల రాజకుమార్, డోన్ మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, మాజీ డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు, మాజీ వైస్ చైర్మన్ ఎర్రిస్వామి, ఎద్దుపెంట గ్రామ మాజీ సర్పంచ్ బంగారు జయచంద్ర, ఎద్దుపెంట వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్, దేవిశెట్టి హరి నారాయణ బ్రదర్స్, రామాంజనేయులు, చల్ల వెంకటరాముడు, రాజేంద్ర, రవి, చల్లా రంగన్న, మనోహర్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బేతంచెర్ల కూటమి నాయకులతో సమావేశం.

పాల్గొన్న డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



**బేతంచెర్ల అక్టోబర్ 13 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని జిఎస్ఆర్ కళ్యాణ మండపంలో పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికలపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని, కూటమిని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ, ఎన్నికలకు పక్కా ప్రణాళికలతో సిద్ధం కావాలని, ప్రజల మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించే దిశగా పని చేయాలని ఎమ్మెల్యే కోట్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి బేతంచెర్ల పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ టిడిపి సీనియర్ నాయకులు పోలూరు రాఘవ రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటిసి జాకిరుల్లా బేగ్, రవీంద్ర నాయక్, బిజెపి నాయకులు నాగ మోహన్, మోహన్ రావు, జన సేన నాయకులు శ్రీకంటి మధు, సి. మద్దిలేటి స్వామి, టిడిపి నాయకులు టైలర్ రాముడు, మేకల నాగరాజు, రూబెన్, కౌన్సిలర్ రామాంజనేయులు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నంద్యాల మండలంలో అన్ని జిల్లాల్లో గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలికి పనులు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):** నంద్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని వెంటనే ప్రారంభించి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఈరోజు నంద్యాల మండలం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల మండల మహాసభ నంద్యాల సిఐటియు జిల్లా కార్యాలయంలో బండి రత్నమయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్ సిఐటియు జిల్లా కార్యదర్శిలు వెన్న బాల వెంకట్ డి లక్ష్మణులు పాల్గొని మాట్లాడుతూ ఎల్ నీ ఓ ప్రభావం వల్ల నంద్యాల మండలం కరువు మండలంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కూడా ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభించకపోవడం వల్ల వ్యవసాయ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాక్షాత్తు మన జిల్లా కలెక్టర్ అన్ని గ్రామాల్లో వెంటనే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ మండల ఏ పీ ఓ ఏ స్పందించకపోవడం చాలా దుర్మార్గంగా ఉందని వెంటనే నంద్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే వ్యవసాయ కార్మికులు అందరినీ కలుపుకొని ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం నంద్యాల మండలం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని మహాసభ ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షునిగా బంగారయ్య కార్యదర్శిగా చెరుకు కృష్ణ ఉపాధ్యక్షులుగా జయన్న బండి రత్నమయ్య, ప్రభుదాసు, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, నాగలక్ష్మి సునీల్ కుమార్, బసురున్ బి ఆంటోనీ కమిటీ సభ్యులుగా నూర్ భాషా, నాగలక్ష్మి, ఏ సంజీవరాయుడు, అశోక్ కుమార్ రంజాబి, తోపాటు 20 మందిని కమిటీ సభ్యులుగా ఏకీభవంగా ఎన్నుకున్నారు.

## స్మశాన వాటిక స్థలం కోసం దళితుల ఆందోళన...శాశ్వత పరిష్కారం చూపాలని సంఘ నాయకుల డిమాండ్.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 13 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో స్మశాన వాటిక స్థలం వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. పూర్వీకుల కాలం నుంచి తమ వర్గాలకు చెందిన వారు వినియోగిస్తున్న ఎకరా 20 సెంట్ల భూమిని స్మశాన వాటికగా కేటాయించాలని కోరుతూ మాల, మాదిగ సంఘాలు టెంట్లు వేసి ఆందోళనకు దిగాయి. గత ఏడాది ఒక వ్యక్తి ఈ భూమిని కొనుగోలు చేసి కంచె వేయడంతో ఈ సమస్య మొదలైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో డీఎస్పీ, తాసిల్దార్ తదితర అధికారుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా మాల మహానాడు అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ మాట్లాడుతూ, పూర్వీకుల నుంచి ఎకరా 20 సెంట్ల భూమిని స్మశాన వాటికగా ఉపయోగించుకుంటున్నారని అయితే ఇప్పుడు దౌర్జన్యంగా ఆ భూమి నుంచి దళితులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి సర్వే చేసి, దళితులకు ఆ స్థలాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామ పెద్దలు మాట్లాడుతూ, స్థలం లేక దళిత కుటుంబాలు అంత్య క్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆళ్లగడ్డలో బహిరంగ సభ నిర్వహించి ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు, స్మశాన వాటికకు స్థలం కేటాయించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని దళిత సంఘాలు స్పష్టం చేశాయి.

## వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

డ్రైవర్లకు మెడకు ఉరి తాడు లాంటి జిఓ నెం. 106ను రద్దు చేయాలి.

సిఐటీయు బేతంచెర్ల మండల కమిటి డిమాండ్.




**బేతంచెర్ల అక్టోబర్ 13 ( నంది పత్రిక ).** వాహనాలు నడిపే డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీవో నెంబర్ 106 (1),(2) ను రద్దుచేసి, వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, లారీ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరి బి. రామాంజనేయులు, ఎపి. ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పి. మద్దిలేటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాహన డ్రైవర్ల పై పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ, మంగళవారం బేతంచర్ల లారీ వర్కర్స్ యూనియన్జనరల్ సెక్రెటరి ( సిఐటియు అనుబంధం ) బి. రామాంజ నేయులు ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లారీ, ఆటో, జీపు, కారు ట్రాక్టర్,, ప్రయివేట్ స్కూల్ డ్రైవర్లు, వ్యాన్ డ్రైవర్లు వాహనాలు నడిపే సందర్భంగా పొర పాటున లేదా అకస్మాత్తుగా జరిగిన ప్రమాదాలకు డ్రైవరే ప్రధాన కారణమని భావించి, ఆ డ్రైవర్ పై 304(ఎ) కేసు నమోదు చేసి, డ్రైవర్ల కుటుంబాలను రోడ్డు పాలు చేసే అడ్డదిడ్డమైన జీవోలను, పాలక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు తక్షణమే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. నిత్యావసరాల సరుకులతో పాటు, అత్యవసర మెడిషన్ సర్వీస్ వాహనాలు నడిపే డ్రైవర్ల సర్వీస్ సేవలు లేకపోతే, ఈ సమాజమే ముందుకు సాగదని, ఈ పాలక ప్రభుత్వాలకు తెలియక పోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్యూటీలు చేస్తూ సమయపాలన పాటించకుండా యజమానులకు లాభాలను సంపాదించి పెట్టే, డ్రైవర్ల పై ఈ పాలక ప్రభుత్వాలకు ఎందుకు అంత కసిఅని ప్రశ్నించారు. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో ట్రాన్స్పోర్ట్ రంగం పూర్తిగా సంక్షోభంలో పడిందని, అందువల్ల యజమానులు లారీఇన్స్టాల్ మెంట్స్ కట్టుకోలేక వాహనాలను తిప్పుకోలేక పోతున్నారని వారన్నారు. లారీ ఆటో, కారు జీపు ట్రాక్టర్ వాహనాలు నడిపే డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం తహసీ ల్దార్ నాగమణికి లారీ, ఆటో జీపు ట్రాక్టర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, జె శ్రీనివాసులు, చల్లా మద్దిలేటి స్వామి, కోట్ల మధు, వెంకటేష్ నాయక్, దేవా నాయక్, లోకేష్, పెద్దయ్య, శంకరాపురం నారాయణ, వెంకట రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుమలేష్, రామళ్ల కోట భాష, అధిక సంఖ్యలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం.

**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 13 (నంది పత్రిక):** యాప్ వినియోగంపై రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎరువుల దుకాణం డీలర్లు కు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నంద్యాల భూసారా పరీక్ష్యా కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ సుందరం పాల్గొని డీలర్స్ కి మరియు రైతు సేవకేంద్రాల సిబ్బందికి శిక్షన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే రోజులో యూరియా డియేపి ఎరువులతో పాటు కాంప్లెక్స్ ఎరువులను కూడా యాప్ ద్వారానే అమ్మకాలు జరపడం పైన సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.



## ప్రతి పేద కుటుంబానికి ఇంటి పట్టా ఇవ్వాలి

- ఎన్నికల హామీ మేరకు జర్నలిస్టులకు నివాస స్థలాలు కేటాయించాలి

- సీపీఐ రిలే నిరాహార దీక్షలకు ఏపీయూడబ్ల్యూజే సంఘీభావం




**కర్నూలు, అక్టోబర్ 13(నంది పత్రిక):** ప్రతి పేద కుటుంబానికి నివాస స్థలం కేటాయించి ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్ వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు వారు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ. మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈ.ఎన్. రాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ. కొండప్ప, ఐజేయూ సభ్యుడు కె. నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. కర్నూలులో అనేక మంది పేదలు సొంత ఇళ్లు లేక అద్దె గృహాల్లో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు కూడా నివాస స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కె. జగన్నాథం, మనోహర్ మాణిక్యం, డి. శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు మధు, నగర అధ్యక్షుడు మల్లికార్జున, నాగరాజు, ఫోటో జర్నలిస్టుల యూనియన్ నాయకుడు రఫీ, సీపీఐ నగర నాయకులు బీసన్న, నాగరాజు, సీ. కుమార్, రామాంజనేయులు, మహిళా సమాఖ్య నాయకులు ధనలక్ష్మి, మునెమ్మ పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 13 (నంది పత్రిక):** రుద్రవరం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు అమ్మవారు భక్తులకు 'సంతాన లక్ష్మీదేవి' అలంకారంలో దర్శనమిచ్చారు. సకల ప్రాణులకు సంతాన భాగ్యాన్ని ప్రసాదించే చల్లని తల్లి అయిన ఈ సంతాన లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే.. పిల్లలు లేని దంపతులకు సంతాన ప్రాప్తి కలగడమే కాకుండా, వారి బిడ్డలకు ఆయురారోగ్యాలు, సకల శుభాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా.. సాయంత్రం తమిళనాడు నుండి వచ్చిన ప్రత్యేక పూజారుల చేత అమ్మవారిని విశేషంగా అలంకరించి, లలితా సహస్రనామ కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను కన్నులపండువగా జరిపారు. పూజా అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా, ఈ ఆధ్యాత్మిక వేడుకలో పూజా దాతలతో పాటు ఆర్యవైశ్య సంఘం పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



**బ్యాలెట్ పేపర్ల ముద్రణ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, భద్రత, సిబ్బంది శిక్షణ, ఫిర్యాదుల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహణకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్నికల సన్నద్ధత, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, పోలింగ్ సిబ్బంది కేటాయింపు, ఎన్నికల సామగ్రి, భద్రత, రవాణా, వెబ్‌కాస్టింగ్, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బ్యాలెట్ పేపర్లను ముందుగానే అంచనా వేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, నాణ్యత తనిఖీ, అభ్యర్థుల వివరాల పరిశీలన, పంపిణీ, భద్రపరిచే ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సుల తనిఖీతో పాటు అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ నంబర్లు, వార్డు నంబర్లు, ఎంఎస్‌పీ, ఎల్ఎస్‌పీ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, ఎన్నికల సామగ్రిని ముందుగానే సిద్ధం చేసి సకాలంలో పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా మూడు విడతల్లో ర్యాండమైజేషన్ నిర్వహించాలని, అవసరమైన సిబ్బందికి అదనంగా 20 శాతం రిజర్వ్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందికి ఎన్నికల విధులు, బాధ్యతలు, పోలింగ్ నిర్వహణ విధానాలపై సమగ్ర శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వినియోగం, వెబ్‌కాస్టింగ్, వాహనాల సమీకరణ, రవాణా సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు, వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని, మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వార్డుల వారీగా ఓటర్ల వివరాలను కచ్చితంగా నిర్ధారించి, అవసరమైన సిబ్బందిని కేటాయించాలని, పోస్టల్ బ్యాలెట్ల ర్యాండమైజేషన్‌తో పాటు వాటి నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలను ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలి**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, వీడియో సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లైసెన్స్‌డ్ ఆయుధాలు కలిగిన వారి వివరాలను సమీక్షించాలని, ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం నిల్వలు, రోజువారీ విక్రయాలు, ఉత్పత్తి వివరాలను పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలను అధికారులు ముందుగానే సందర్శించి తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటర్నెట్ సదుపాయాన్ని పరిశీలించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన రవాణా, భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ కోసం కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ నియంత్రణ, మీడియా మేనేజ్మెంట్ తదితర అంశాలపై ఆయా నోడల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, అవసరమైన నివేదికలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని సూచించారు.

**ఎన్నికల ఏర్పాట్లకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రతి దశకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువులోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా బ్యాలెట్ పేపర్ల సంఖ్య, ముద్రణ, నాణ్యత, పంపిణీ, భద్రతకు సంబంధించి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన గడువులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన సిబ్బంది, సామగ్రిని సమకూర్చుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**ఎస్ఎఫ్ఐ నాయకులు**




**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోనిలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ాఖీ× నాయకులు ఆదోని ూుూా జయ శర్మ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ాఖీ× కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ శశిధర్ మాట్లాడుతూ,ఐదు నియోజకవర్గాల మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆదోనిలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుప్రస్తుతం మహిళా పోలీస్ స్టేషన్ కర్నూలు నగరంలో ఉండటంతో ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు చెందిన మహిళలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కర్నూలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దాదాపు 120 నుంచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి రావడం, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారుమహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస, కుటుంబ సమస్యలు, వేధింపులు, లైంగిక వేధింపుల వంటి సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు మహిళా పోలీసు అధికారులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో మహిళా సీఐ అందుబాటులో లేకపోవడం వల్ల మహిళలు తమ సమస్యలను మహిళా పోలీసు అధికారులకు నేరుగా తెలియజేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారుమహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆదోని పట్టణంలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి, మహిళా సీఐతో పాటు అవసరమైన మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలని కోరారు. ఆదోనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ఐదు నియోజకవర్గాల మహిళలకు సమీపంలోనే పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని, తమ సమస్యలపై సత్వర న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు కావున సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి ఆదోనిలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ాఖీ× నాయకులు కోరారు

## ప్రజాసేవే ధ్యేయం.. రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీకి సిద్ధం! ముత్యాల ప్రసాద్ రావు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 13 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామ సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వుడ్ అయితే ప్రజల కోరిక మేరకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా వివిధ సంఘాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తన సమస్యలుగా భావించి సంబంధిత అధికారుల దృష్టికి, ప్రభుత్వానికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. గ్రామపంచాయతీలోని వందలాది మంది ప్రజలు తనకు మద్దతుగా నిలిచి పోటీ చేయాలని కోరుతున్న నేపథ్యంలో, వారి అభీష్టం మేరకు మరింత బాధ్యతతో ప్రజాసేవ చేసేందుకు ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నానని ముత్యాల ప్రసాద్ రావు వెల్లడించారు.

## వైఎస్ అవినాష్ రెడ్డిని కేసులో ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయి: నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల అక్టోబర్ 13 (నంది పత్రిక):** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోందని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఏడేళ్లకు పైగా గడిచినా అసలైన దోషులను గుర్తించలేదని విమర్శించారు. ఈడీ కేసులోనూ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు అడ్డంకులు సృష్టించేందుకే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. వివేకానంద రెడ్డి కుమార్తె సునీత, ఆమె భర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పలుమార్లు కలవడం, వారి సూచనల మేరకు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు, సీబీఐ కోర్టుల్లో న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన సొంత చిన్నాన్నను హత్య చేసేంతటి వ్యక్తి కాదని నాగార్జున రెడ్డి అన్నారు. వివేకానంద రెడ్డి జీవించి ఉంటే జగన్‌కు రాజకీయంగా అండగా ఉండేవారని అభిప్రాయపడ్డారు. రాజకీయంగా జగన్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక అధికార పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైఎస్సార్ కుటుంబానికి పులివెందులలో ప్రత్యేక గౌరవం, అభిమానం ఉన్నాయని పేర్కొన్న నాగార్జున రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలిపారు. పులివెందుల అంటే వైఎస్సార్, వైఎస్సార్ అంటే పులివెందుల అనే గుర్తింపు ప్రజల్లో ఉందని పేర్కొన్నారు.

## బద్వేల్ మున్సిపల్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకుల కీలక సమావేశం

**బద్వేల్, అక్టోబర్ 13(నంది పత్రిక ):** జరగనున్న బద్వేల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగసాని గురుమోహన్ నివాసంలో సమావేశమై ఎన్నికల కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్, పార్టీ సీనియర్ నాయకుడు అల్లా ప్రకాష్, బిజ్జం రమణ, అనిల్ రాజు, శ్రీను, తిరుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, వార్డుల వారీగా పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడం, ప్రజా సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలవడం వంటి అంశాలపై సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించి, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో బద్వేల్ మున్సిపాలిటీలో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు సూచించారు.



## కురుబల సంక్షేమానికి రెండు కీలక ప్రతిపాదనలు.

**50 ఏళ్లు నిండిన గొర్రెల కాపరులకు పింఛన్ ఇవ్వాలి..**

**ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల భూమి కేటాయించాలి.**

**విజయవాడలో కురుబ కురుమ కార్పొరేషన్ మూడో బోర్డు సమావేశం.**



**ఆదోని నంది పత్రిక ప్రతినిది** ఆంధ్రప్రదేశ్‌లోని కురుబ, కురుమ సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏపీ కురుబ కురుమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. విజయవాడలోని బీసీ భవన్‌లో కార్పొరేషన్ మూడో బోర్డు సమావేశాన్ని చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భీమశంకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ.. కురుబ, కురుమ సామాజిక వర్గాల జీవనోపాధి, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమావేశంలో రెండు కీలక ప్రతిపాదనలను అజెండాలో పొందుపరిచినట్లు తెలిపారు.

**గొర్రెల కాపరులకు పింఛన్ ఇవ్వాలి :** గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న కురుబ, కురుమ సామాజిక వర్గాలకు చెందిన కాపరులకు 50 ఏళ్లు నిండిన తర్వాత పింఛన్ అందించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గొర్రెల మేత కోసం ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ చర్యలు గొర్రెల కాపరుల జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు.

**గత ప్రతిపాదనల అమలుపై చర్చ:** గత బోర్డు సమావేశంలో ప్రతిపాదించిన అంశాల్లో గొర్రెలకు జీవబీమా సౌకర్యం కల్పించే అంశం అమలులోకి వచ్చిందని తెలిపారు. గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించే అంశం ఇంకా పెండింగ్‌లో ఉందని, దీనిని త్వరలో అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపినట్లు పేర్కొన్నారు. కురుబ, కురుమ సామాజిక వర్గాల అభ్యున్నతికి సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లేందుకు బోర్డు సభ్యులంతా సమన్వయంతో పనిచేయాలని మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**హుసేనాపురం హౌసింగ్ లేఔట్‌లో గృహ నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ**

**కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** గృహ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలోని హౌసింగ్ లేఔట్‌లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. గృహ నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్...గృహ నిర్మాణాల్లో బేస్‌మెంట్, రూఫ్ లెవల్, ఆర్సీ (=జ) లెవల్, మరుగుదొడ్ల నిర్మాణం, తుది దశ పనులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి నిర్మాణ దశకు సంబంధించిన బిల్లుల సమర్పణ, ఆమోదం, చెల్లింపుల ప్రక్రియను సమీక్షించారు. నిబంధనల ప్రకారం బిల్లుల ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, లబ్ధిదారులకు నిర్మాణ పనులు కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. సిమెంట్, స్టీల్, ఇసుక, ఇటుకలు తదితర నిర్మాణ సామగ్రి ధరలు, కూలీల ఖర్చులు, నిర్మాణానికి అవుతున్న వ్యయ వివరాలను స్థానికులు, సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన సామగ్రి లభ్యత, వ్యయాల వివరాలను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో పిల్లర్లు, స్లాబ్ నిర్మాణం, లీకేజీల నివారణ తదితర సాంకేతిక అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ దశల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారాలు చూపాలని సూచించారు. హౌసింగ్ లేఔట్‌లో తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనపై ఆరా తీశారు. గృహ నిర్మాణాలకు, లబ్ధిదారుల నివాసానికి అవసరమైన సదుపాయాల కల్పనలో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, పనులను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి వెచ్చించిన ఖర్చు, నిర్మాణ పనుల వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో ఏం. నాగ అనసుయ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీకి వర్ష సూచన.. రానున్న మూడు రోజులు వానలు

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. బంగాళాఖాతంపై ఏర్పడిన ద్రోణితో పాటు ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదవుతాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం (అక్టోబర్ 14) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వర్షం సమయంలో చెట్లు, భారీ హోర్డింగుల కింద నిలబడవద్దని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే రైతులు, కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎయిడ్ శిక్షణ శిబిరం -డా.అరుణ కుమారి



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):** రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ పొందిన ప్రతి ఒక్కరిని ప్రతి పాఠశాలలో, కళాశాలలో శిక్షణ ఇచ్చే విధంగా తయారు చేయడమే రెడ్ క్రాస్ లక్ష్యం అని రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణకుమారి అన్నారు. స్థానిక మండల కేంద్రమైన మిడుతూరులో గత మూడు రోజులుగా జరుగుతున్న సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ శిబిరాన్ని రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి సందర్శించారు .ఈ సందర్భంగా ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ పొందిన వారితో మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ తమ తమ ప్రాంతాలలో పాఠశాలలను కళాశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ల పై శిక్షణ ఇచ్చే విధంగా తయారవ్వాలి అనేది రెడ్ క్రాస్ లక్షంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ కుమారి ఫస్ట్ ఎయిడ్ సి పి ఆర్ ల పై పలు మెలకువలను శిక్షకులకు నేర్పించారు.

# కీలక పనితీరు సూచికల లక్ష్యాల సాధనలో వెనుకబడిన శాఖలు పురోగతి సాధించాలి

## శాఖల పనితీరులో మెరుగైన గ్రేడ్ సాధించేందుకు లక్ష్యాల మేరకు అధికారులు పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో:** జిల్లాలో వివిధ శాఖల పనితీరును ప్రతిబింబించే కీలక పనితీరు సూచికలు (ఖ్రూ×) లక్ష్యాల సాధనలో వెనుకబడిన శాఖలు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ అంశం పై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పనితీరు సూచికల్లో మెరుగైన గ్రేడ్ సాధించేలా పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ శాఖలు తమ పనితీరు సూచికలను నిరంతరం సమీక్షించుకోవాలని, ప్రస్తుతం ఉన్న గ్రేడ్ నుంచి మెరుగైన గ్రేడ్‌కు చేరుకునేందుకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సుంకేశుల ప్రాంతంలో సిద్ధంగా ఉన్న చేప పిల్లలను అనుకూలమైన నీటి వనరుల్లో త్వరితగతిన విడుదల చేయాలని, చేప పిల్లల ఉత్పత్తి, నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, సాధ్యమైన మేరకు లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ మత్స్యశాఖ డిడి ని ఆదేశించారు. జిల్లాలో మధుమేహం, అధిక రక్తపోటు రోగుల స్క్రీనింగ్, తదుపరి వైద్య పరీక్షలు, చికిత్సల పురోగతికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలతో పోలిస్తే స్క్రీనింగ్, ఫాలోఅప్ సేవల్లో ఆశించిన పురోగతి సాధించలేదన్నారు. సంచార చికిత్స కార్యక్రమం ద్వారా మధుమేహం, రక్తపోటు రోగులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన మందుల లభ్యతను పరిశీలించి, రోగుల ఫాలోఅప్‌ను మెరుగుపరచాలని కలెక్టర్ తెలిపారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన ఖ్రూ× సూచికల్లో జిల్లాకు మెరుగైన గ్రేడింగ్ సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో వెనుకబాటుకు గల కారణాలను గుర్తించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు.. గృహ నిర్మాణాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించి, ఖ్రూ×లో 'ఖ్రూ' గ్రేడ్ సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక లక్ష్యం 4,200 కాగా, ఇప్పటివరకు సాధించిన పురోగతి లక్ష్యానికి అనుగుణంగా లేదని కలెక్టర్ పేర్కొన్నారు. నవంబర్ నెలాఖరులోగా కనీసం 3,000 నిర్మాణాలు పూర్తి చేసి, సీ–గ్రేడ్ నుంచి బీ–గ్రేడ్‌కు చేరుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ ఫర్ ఆల్ విభాగంలోనూ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. నవంబర్ 18లోగా నిర్దేశిత లక్ష్యాలను సాధించి బీ–గ్రేడ్‌కు చేరుకోవాలని, అనంతరం జనవరి నాటికి ఏ–గ్రేడ్ సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. దివ్యాంగులకు వినికిడి యంత్రాల పంపిణీకి సంబంధించి అందుబాటులో ఉన్న యంత్రాలను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. దివ్యాంగుల సంఖ్యను అంచనా వేసేందుకు అవసరమైన శిబిరాలను నిర్వహించకపోవడం వల్ల సంబంధిత పనితీరు సూచికల్లో ఆశించిన గ్రేడ్ సాధించలేకపోయారని, దివ్యాంగుల అంచనా శిబిరాల నిర్వహణలో జాప్యం చేయకుండా శిబిరాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో సిపిఓ భారతి, మత్స్యశాఖ డిడి రంగనాథ్ బాబు, ఏపిఎంఐపి పిడి శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం శాఖ అధికారిని రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు





**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని సంగమేశ్వరం వద్ద కృష్ణానదీ తీరంలో ఎగువ పుష్కర ఘాట్ వద్ద ఉన్న ఉమా మహేశ్వరాలయంలో మంగళవారం దసర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ప్రత్యేక పూజలు జరిగాయి. లలితా దేవి అమ్మవారికి, శివలింగానికి భక్తులు కుంకుమార్చన, పుష్పార్చన, రుద్రాభిషేకం, కృష్ణాజలాలతో అభిషేకం, మంగళహారతీ వంటి విశేష పూజలను ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారు ఉమామహేశ్వరాలయంలో విజయదుర్గ, విజయ గణపతి. కనకదుర్గాదేవి అలంకారాలతో కొలువు దీరింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుకొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న శిల్పా చక్రపాణి రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగానిర్వహించిన శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారితో ఆలయ అభివృద్ధి ఆలయంలో అన్నదాన కార్యక్రమం తదితర అంశాలపై చర్చించి ఆలయాభివృద్ధికి ఏదైనా అవసరమైతే నన్ను సంప్రదించండి నేను తగు ఆర్థిక సహాయం సమకూర్చదను అని ఆలయ కమిటీ సభ్యులతో తెలియజేయడం జరిగిందికార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్







## ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో చీఫ్, అక్టోబరు 13: నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ స్థానిక ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు హాళ్లు, మేయర్ పదవికి సంబంధించిన ఓట్ల లెక్కింపు హాల్, ఎన్నికల సామగ్రి నిల్వ గదులు, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్ల నిరీక్షణ గదులు, మీడియా గది, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లకు సంబంధించి రూపొందించిన గదుల వారీ ప్రతిపాదనలను పరిశీలించారు. కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన గదుల లభ్యత, అంతస్తుల వారీగా గదుల కేటాయింపు, సిబ్బంది మరియు ఎన్నికల విధులకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ప్రతిపాదనల ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తుల్లో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేయర్ పదవికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం భవనంలోని మొదటి అంతస్తు సెంట్రల్ హాల్‌ను, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుకు సంబంధించి మొదటి అంతస్తులో 1 నుంచి 18వ వార్డు వరకు, రెండవ అంతస్తులో 19 నుంచి 66వ వార్డు వరకు ఆర్.ఓ. క్లస్టర్ల వారీగా ప్రతిపాదనలు రూపొందించారని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి ఆమోదానికి అనుగుణంగా రెండు స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, గదుల కేటాయింపులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీ లత,ఎలక్షన్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి.

## కమిషనర్ ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 13 నంది పత్రిక** నిబద్ధతతో నిష్పక్షపాతంగా తిరుపతి నగరపాలక సంస్థ సాదారణ ఎన్నికల విధులను నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. మునిసిపల్ సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న ఆర్.ఓ లు, ఏఈఆర్వో లు, సహాయక సిబ్బందికి స్థానిక కచ్చపి ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిబద్ధతతో నిష్పక్షపాతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిబంధనల పాటిస్తూ తమ విధులను నిర్వహించాలని తెలిపారు. ఎవరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్నా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలుప్పారు. ప్రీసైడింగ్ ఆఫీసర్ డైరీ, హాండ్ బుక్ ను తప్పక నిర్వహించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. విధుల్లో పొరపాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. శిక్షణ అనంతరం ఎలక్షన్ మెటీరియల్ ను అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, భరత్, ఆర్.ఓ లు, ఏ.ఆర్.ఓ లు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రఘంట అలంకరణలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు



**బనగానపల్లె అక్టోబర్ 13నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగం గా మూడవ రోజు అమ్మవారు చంద్రఘంట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మూడవరోజు ఉదయాన్నే సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి ప్రాతః కాలాది విశేష పూజ,అష్టైశ్వర్య మహా మంగళ నిరాజనం తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది. అనంతరం యాగశాల నందు ఆలయ అర్చక, వేద పండితులు అవాహిత పూజ, చండీపారాయణశీ,వేదపారాయణం పూజలు చెయ్యడం జరిగినది. మూడవ రోజు అమ్మవారు చంద్రఘంట అలంకరణలో భక్తులని అనుగ్రహించారు. అదేవిధం గా సాయంత్రం ప్రకార రథోత్సవం నిర్వహించడం జరిగినది. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్ . శ్రీనివాస రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీ.వీ కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పీ.వీ.నాగార్జున రెడ్డి పర్యవేక్షించారు.

# పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## 55 మంది లబ్ధిదారులకు రూ.24.25 లక్షల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**బనగానపల్లె అక్టోబర్ 13నందిపత్రిక** ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ ఎఫ్ ) ఎంతో అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.మంగళవారం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.24,25,160 ఆర్థిక సహాయాన్ని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టండి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**బనగానపల్లె అక్టోబర్ 13నందిపత్రిక** ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులకు ఆదేశించారు .మంగళవారం బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతులు, అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించిన ఆయన సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఇదివరకే పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల వినతులపై నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా స్పందించాలని పేర్కొన్నారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టడం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి: ఉసిరికాయల పురుషోత్తం గౌడ్






**వెలుగోడు (నందిపత్రిక, అక్టోబర్ 13):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ బిజెపి నాయకుడు ఉసిరికాయల పురుషోత్తం గౌడ్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆయన బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కె. నర్సింగరావులను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ... వెలుగోడు మండల పరిధిలోని బిజెపి బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇస్తే బిజెపిని విజయం వైపు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మద్దతుదారులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణా దేవి గా శ్రీశ్రీశ్రీ కాళికామాత



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13, నంది పత్రిక** పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలసిన శ్రీ కాళికా మాత దేవస్థానము నందు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, అన్నపూర్ణా దేవిగా అలంకారం నిర్వహించారు. అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు, లోకేష్ ఆచార్యులు పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం స్వబీసీ ప్రవచనకర్త ఆదిత్యశర్మచే ఆధ్యాత్మిక ప్రసంగం అద్భుతంగా ప్రవచించారు. అనంతరం అల్పాహార వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసచారులు, ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి యాడిగోపాలాచార్యులు, కోశాధికారి రామ్మోహన్ ఆచార్యులు, మహిళా కమిటీ విభాగం, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెద్ద చింతకుంట దేవరాయపురం పోలింగ్ బూతులు ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి రవికుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13 నంది పత్రిక** రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డ పట్టణంలోని పెద్ద చింతకుంట దేవరాయ పురంఫ్యాక్షన్ ప్రాంతాలలోని పోలింగ్ బూతులను ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతవాసులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పట్టణంలో ప్రాంతంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆళ్లగడ్డ టౌన్ సిఐ రాము, ఎస్ఐ వీరయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం గారు ఈసారైనా హామీలు నెరవేర్చండి ఏపీడబ్ల్యూజేయు డిమాండ్




**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరాయి ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీయు డబ్ల్యూ జె రాష్ట్ర నాయకులు కొండప్ప, బి నాగరాజు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస్ గౌడ్ దీక్షా శిబిరానికి విచ్చేసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి చంద్రబాబునాయుడు ఉపయోగం లేని భూములు హైదరాబాదులో జూబ్లీహిల్స్, ఫిల్మ్ సిటీ తరహా అభివృద్ధి చేస్తాడని తెలంగాణ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు నమ్మి గద్దెనెక్కిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఆయన కుమారుడకు పోటీ చేయకుండానే నామినేటెడ్ పదవి ద్వారా మంత్రి పదవులను దక్కించుకున్నారు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని ఏ మాత్రం చొరవ చూపలేదని వారు తెలియజేశారు. టెక్నాలజీ పేరుతోనే వేలకోట్ల రూపాయలు బడా బాబులకు కట్టబెట్టారు తప్ప నిత్యవసర వస్తువుల ధరలు కరెంట్ బిల్లులు బస్సు చార్జీలు పెంచుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు ఇది గమనించిన ప్రజలు ఒకసారి ఇంటికే పరిమితం చేయగా, 2024 సంవత్సరంలో కల్లబొల్లి హామీలతో సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి మరొకసారి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు మోసం చేసేందుకు వెనుకాడలేదని అందులో భాగమే పేదోడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వం పథకాలన్నిటిని ప్రజలకు చేరవేసే జర్నలిస్టుల కూడా కర్నూలు జిల్లాలో జగన్నాథ గట్టు సమీపంలో ప్లాట్లు ఇస్తామని భూమి కేటాయించి ఇంతవరకు వారికి పూర్తిస్థాయిలో అందజేయలేదని, అదే కాకుండా ఆ ఫ్లాట్లలో ఎర్రమట్టిని కొంతమంది మట్టి మాఫియాలు జెసిబి ల మట్టిని తరలిస్తూన రాజకీయ నిరుద్యోగులు వ్యాపారం చేస్తే ఇంతవరకు వారి పైన చర్యలు లేకపోగా వాటిని ఇంతవరకు జర్నలిస్టుల లబ్ధిదారులకు అందజేయలేదని వారు గుర్తు చేశారు. 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవము నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన కూటమి ప్రభుత్వ అధినేత కల్లబొల్లి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంలో దిట్ట అని ప్రజలు గ్రహించలేకపోయారని వారు ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆయన ఏదైనా అభివృద్ధి చేశారంటే ల్యాండ్ పులింగ్ ద్వారా రైతుల నుండి వేల ఎకరాలు రైతుల నుంచి తక్కువ రేట్లకే తీసుకొని బడా పారిశ్రామిక వ్యక్తులకు చంద్రబాబు అనుచరులకు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి భూములను అప్పజెప్పితున్నాడు కేంద్ర ప్రభుత్వ లో భాగస్వామిగా ఉండి కూడా మన రాష్ట్రానికి ఏ ఒక్క జాతీయ ప్రాజెక్టు తీసుకురాలేదు మరి కేంద్ర ప్రభుత్వంలో ఎందుకు నరేంద్ర మోడీ సంక నాకుతూ ఉన్నాడో ప్రజలకు అర్థమవుతున్నది ఆయన కేసులు మాఫీ చేసుకోవడానికి ఆయన పుత్రుడిని సీఎం చేసుకోవడానికి మాత్రమే మోడీ సంక నాకుతున్నాడని వారన్నారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు చెప్పినటువంటి రెండు సొంత భూమి ఇప్పటికే ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వాళ్లకి పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే ఏదైనా పక్షాన నేను కూడా కలిసి పోరాటం చేస్తారని వారు అన్నారు మీరు చేస్తున్న ఈ దీక్షలు విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు జగన్నాథం మాట్లాడుతూ మిగిలిన రెండు సంవత్సరాలైనా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యంగా రాయలసీమ జిల్లాల పైన మనసుపెట్టి సొంతింటి కల నెరవేర్చడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తే ఆంధ్ర ప్రజలు మరొక 40 సంవత్సరాలు మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటారని లేదంటే రెండు సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో శాశ్వతంగా మిమ్మల్ని మర్చి పోయే విధంగా తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శులు డి శ్రీనివాసరావు సి మహేష్ నగర్ కార్యవర్గ సభ్యులు భద్రకుమార్,బీసన్న,కుమార్, నల్లన్న,బంగారు పేట సురేష్, ప్రజానాట్యమండలి కళాకారులు, గోవిందరావు కాలనీ శాఖ కార్యదర్శి రామాంజి, ధనలక్ష్మి, సత్యం సి ఆర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**వెలుగోడు (నంది పత్రిక, అక్టోబర్ 13):**వెలుగోడు పట్టణంలో స్థానిక అమ్మవారి శాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆశ్వయుజ శుద్ధ తదియ సందర్భంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూరా ణదేవిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం కలశ స్థాపన, రుద్రాభిషేకం, షోడశోపచార పూజలు, ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు శాశ్వత సామూహిక పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాత్రి 8 గంటలకు భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం. అమ్మవారి దర్శనంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

# న్యూఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల వైఖరికి నిరసన

## నేడు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

## ప్రతి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

## నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి: ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పిలుపు



**కర్నూలు సిటీ నందిపత్రిక** న్యూఢిల్లీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై పోలీసుల దాడుల యత్నాలు, నిర్బంధ చర్యలను నిరసిస్తూ (అక్టోబర్ 14) జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బిజెఏ ) రాష్ట్ర కమిటీలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. ఓటర్ల జాబితాలోని అక్రమాలను ప్రశ్నిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమాలను కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై పోలీసులు ఆంక్షలు విధించి, నిర్బంధించే ప్రయత్నాలు చేయడాన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయుల పట్ల పోలీసుల వైఖరి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లాలోని ప్రతి నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ నాయకత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అన్ని మండలాల్లో నిరసనలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, విధి నిర్వహణలో వారికి భద్రత కల్పించడం కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.జి. ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ పి. జయరాజు పిలుపునిచ్చారు.

# అభివృద్ధి చేయని వైఎస్సార్‌సీపీకి ఓట్లు అడిగే హక్కు లేదు






## మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి

## రూ.4.50 కోట్లతో నిర్మించిన సంజీవనగర్ శ్రీనివాస సెంటర్ సీసీ రోడ్డు ప్రారంభం

## కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రూ.5 వేల కోట్లతో రహదారుల నిర్మాణం

## అసెంబ్లీకి రానివారికి మున్సిపల్, స్థానిక ఎన్నికలు ఎందుకు?

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 13 ( నంది పత్రిక )** ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసి, ఎలాంటి అభివృద్ధి చేయని వైఎస్సార్‌సీపీకి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు-భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్ నుంచి శ్రీనివాస సెంటర్ వరకు రూ.4.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మంత్రులు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.5 వేల కోట్ల వ్యయంతో రహదారుల పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగానే ఒక్క నంద్యాల జిల్లాలోనే రూ.28 కోట్ల విలువైన రోడ్డు పనులను వేగవంతం చేశామన్నారు. సిరివెళ్లరుద్రవరం రోడ్డుకు రూ.3 కోట్లు మంజూరు చేశామని, ఎస్సార్‌బీసీ కాలనీ నుంచి పోలూరు అడ్డరోడ్డు వరకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం సగంలో వదిలేసిన పద్మావతినగర్ రోడ్డును కూటమి ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని, గతంలో టీడీపీ ప్రభుత్వంలో నంద్యాలలో రూ.70 కోట్లతో సీసీ రోడ్లు వేసిన ఘనత తమదేనని గుర్తుచేశారు. ఆటోనగర్, వైఎస్సార్ నగర్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించామని, 'అమృత్' పథకం ద్వారా మరో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ తీరుపై మంత్రులు నిప్పులు చెరుగుతూ... "గత ఐదేళ్లలో నిరుద్యోగులకు ఒక్క డీఎస్సీ ఉద్యోగం కూడా ఇవ్వని వారు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేసి అసలు విషయం తెలుసుకుని సైలెంట్ అయ్యారు. ప్రజలు తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేస్తే, ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం హాస్యాస్పదం అన్నారు . హోదా అంటే అడగ్గానే ఇచ్చే చాక్లెట్ కాదని . ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడకుండా, ప్రజాధనం నుంచి జీతాలు ఎలా తీసుకుంటారు?" అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్, మైనింగ్ కుంభకోణాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఇరుక్కోవడానికి వైఎస్ జగన్ అవినీతి విధానాలే కారణమని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యాపారులను, అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసే సంస్కృతి వైఎస్సార్‌సీపీ నేతలదని, బెదిరింపులతో ఎవరూ గెలవలేరని హితవు పలికారు. అభివృద్ధిని కాంక్షించే కూటమి అభ్యర్థులనే ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నంద్యాల పట్టణ సుందరీకరణకు, బొమ్మల సత్రం అభివృద్ధికి మరిన్ని నిధులు విడుదల చేసి పనులను పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, జిల్లెల్ల శ్రీరాములు, మనియార్ ఖలీల్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన దేవస్థానం సిబ్బంది



**బనగానపల్లె అక్టోబర్ 13నందిపత్రిక** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అక్టోబర్ 11వ తేదీ నుంచి అక్టోబర్ 20 వ తేదీ వరకు వైభవం గా జరగనున్న శరన్నవరాత్రి మహోత్సవాలకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి .సి జనార్ధన రెడ్డి ని నందవరం ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి అర్చకులు సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండ తగిన ఏర్పాట్లు చెయ్యాలని వారికీ సూచించారు. కార్యక్రమం లో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి చైర్మన్ నాగార్జున రెడ్డి, ఈవో శ్రీనివాస రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం

## క్షేత్రస్థాయిలో కదం తొక్కండి

## కల్లూరు అర్బన్‌లో పార్టీ శ్రేణులకు

## కాటసాని రామభూపాల్ రెడ్డి దిశానిర్దేశం



**కర్నూలు సిటీ నంది పత్రిక** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కల్లూరు అర్బన్‌లోని 36, 37వ వార్డులకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సన్నద్ధతపై కాటసాని దిశానిర్దేశం చేశారు. వార్డుల వారీగా పార్టీ పరిస్థితి, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలతో మమేకమయ్యే విధానాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.

అనంతరం పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తిస్తూ వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో 36, 37వ వార్డులకు చెందిన పార్టీ శ్రేణులకు కాటసాని పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పార్టీ కష్టకాలంలో వెన్నంటి నిలిచిన కార్యకర్తలను మరచిపోమని,

పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరి సేవలకు గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్లూరు అర్బన్ 36, 37వ వార్డు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీకి పాల్పడినవారు దేశద్రోహులు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఓట్ చోరీకి పాల్పడిన వారు దేశద్రోహులని, కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది ఓట్ చోరితోనేనని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత ఆరోపించారు. ఓట్ చోరిపై జ్ఞానేష్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు 48వ వార్డు రోజా వీధిలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ధర్నా చేసింది. మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ ఒక్క దేశం ఒక ఎన్నిక పేరుతో ఓట్ చోరీకి పాల్పడుతూ దేశాన్ని ఎన్డీఏ తనకబందస్తుల్లోకి తీసుకునేలా ఓట్ చోరి భారత ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రోద్బలం తో చేయడం సిగ్గుచేటు అంటూ ఆరోపిస్తూ ఆందోళన చేశారు. భారత్ ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ మోడీ అమిషా చేతిలో కీలుబొమ్మగా ఉండడం కంటే రాజీనామా చేయడం ఉత్తమమని, ఓట్ చోరీలకు పాల్పడిన వారు దేశద్రోహులని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వదివన్ రామ్, బోయ నాగన్న నాగప్ప, నారాయణమ్మ నాగమద్దమ్మ ముంతాజ్ షహనాజ్ పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంపొందించి, ఆర్థికంగా బలోపేతం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం





### రూ.50 లక్షల విలువైన ఆటోలు, మోపెడ్లు, బోట్లు, వలల పంపిణీ
### కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 13 నంది పత్రిక** నరసాపురం మండలం, పెద్దమైనవాని లంక గ్రామంలో మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులు రూ.50 లక్షల విలువైన 7ఆటోలు, 12 మోపెడ్లు, 20 బోట్లు, మరియు వలలు 39 మంది మత్స్యకార లబ్ధిదారులకు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. సముద్ర తీర ప్రాంతమైన పెద్దమైన వానిలంక మత్స్యకారులు వారి జీవితాల వెలుగు నింపింది కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆమె ఈ ఊరు ఆడబిడ్డగా వారి కష్టాలు తెలుసుకుని వారి కి ఏ విధంగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. సముద్రం కోత నివారణకు రూ 13 కోట్లతో గోడ నిర్మాణం, డిజిటల్ భవనం నిర్మాణం, ప్రతి ఇంటికి సోలార్ కాంతులు అందిస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారులు జీవనోపాధికి భృతి కల్పిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సహకారమును లబ్ధిదారులు సక్రమంగా ఉపయోగించుకుని జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తీర ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు తీర ప్రాంతం సముద్ర కోతకు గురి అవకుండా డిలీట్ కంపెనీతో 13 1/2 కోట్లతో ఒక కిలోమీటర్లు గోడ నిర్మించడం జరిగిందని అన్నారు. మత్స్యకారుల జీవనోపాధి కొరకు మత్స్యకారులకు అవసరమైన వృత్తి పరికరాలు, రవాణా సదుపాయాలు అందించడం ద్వారా వారి ఉపాధిని మరింత మెరుగుపరచ వచ్చని అన్నారు. ఆటోలు, మోపెడ్లు అందుకోవడం ద్వారా చేపల రవాణా, విక్రయాలకు సౌలభ్యం కలుగుతుందని, బోట్లు, వలలు అందుకోవడం ద్వారా చేపల వేటకు అవసరమైన వనరులు సమకూరుతాయని అన్నారు.మత్స్యకారుల సంక్షేమం, వారి జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు తమకు అందించిన వాహనాలు, బోట్లు, వలలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు.

స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించవచ్చని తెలిపారు. మత్స్యకారులు తమ వృత్తిలో మరింత అభివృద్ధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.ఎస్బీఐ సీఎస్ఆర్ నిధుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకారులకు ఉపాధి సాధనాలు అందుబాటులోకి రావడంతో వారి వృత్తి కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుంది. ఇటువంటి సహాయ కార్యక్రమాలు మత్స్యకార కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ రామకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి డా. డి. శ్రీనివాస్,ఎల్ డి ఎం జాన్ మార్టిన్, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పిఆర్ఓ పేరాల మోహన్, కొవ్వలి ఎతి రాజా రామ్మోహన్ రాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.







# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 13 నంది పత్రిక** భీమవరం పిపి రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్ కు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ప్రతి నెలలో ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. గ్లోరియా, ఎలక్షన్ సెక్షన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ హెచ్ ఎన్ సి శేఖర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# పేద ప్రజల అభివృద్ధికి కూటం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది



**తాడేపల్లిగూడెం, బ్యూరో చీఫ్ . అక్టోబర్ 13. నంది పత్రిక** ఆరు దశాబ్దాలుగా సెక్షన్ 22 ఏ నిషేధిత భూములు సమస్యను పరిష్కరించినందుకు పడాల శ్రీరామ్ నగర్ గ్రామ ప్రజలు స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, మరియు జిల్లా కలె క్టర్ చదలవాడ నాగరాణి లను అభినందించారు. మంగళవారం స్థానిక పడాల శ్రీరామ్ నగర్ లో నిర్వహించిన పట్టా భూముల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శాసనసభ్యులు అన్నారు. అనాదిగా అపరిష్కృతంగా ఉన్న పడాల గ్రామ ప్రజల పట్టాల పంపిణీ సమస్యను పరిష్కరించిన రెవిన్యూ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ముఖ్యంగా భూ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ కల్ప శ్రీ త్వరితగతి నభూమి పట్టాలు పంపిణీకు కృషి చేశారని శాసనసభ్యులు శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో పేద ప్రజలు సమస్యలను పి జి ఆర్ ఎస్ లో పరిష్కరించడంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాను కృషి చేయడం జరుగుతుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. పడాల గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని, అంగన్వాడి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా శాసనసభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి మాట్లాడుతూ సెక్షన్ 22ఖ కింద హక్కులు లేని భూమిని వినియోగించుకునే విధానం తెలియక ప్రజలు సతమతమయ్యే వారని , భూ సమస్యలు, పట్టాలు పంపిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూయంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా భూ సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మాకు తెలియజేయడం జరిగిందని ఆమె అన్నారు. పడాల శ్రీరామ్ నగర్ లో 79 మంది 22 సెక్షన్ ఏ లో పరిష్కరించవలసి ఉండగా 39 మందికి భూపట్టాలు పంపిణీ చేయడం జరిగిందని అని చెప్పారు. దర్శిపరు పెంటపాడు , దండ గర్ర గ్రామాల్లో 22 ఏ రెవిన్యూ పరమైన ఇబ్బందులు ప్రయారిటీ బేసిస్ లో పరిష్కరించేందుకు కృషి చేయాలని రెవిన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ చట్టపరమైన అంశాల దృష్టిలో ఉంచుకుని భూ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుంది జాయింట్ కలెక్టర్ కల్ప శ్రీ అన్నారు. అనంతరం 39 మందికి పట్టా భూములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యారావు, బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు, ఏం సి డైరెక్టర్ మల్లేశ్వరరావు, వర్తనపల్లి కాశి, సాల్మన్ రాజు కొల్లి సూరి ప్రకాష్ వాడపల్లి సుబ్బరాజు, రాజేంద్రప్రసాద్ కొనగల హరినాథ్ ఉప్పల కృష్ణ, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోటో క్యాప్షన్. మంగళవారం పడాల శ్రీరామ్ నగర్ లో భూమి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్ట నిర్వహించినర్ కల్పశ్రీ, ఆర్డిఓ సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.–



# విభిన్న ప్రతిభావంతులు ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా జీవించేందుకు సహాయ ఉపకరణాల పంపిణీ





### రూ.1.10 కోట్ల విలువైన 530 సహాయ ఉపకరణాలు 365 మంది లబ్ధిదారులకు అందజేత
### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

**పాలకొల్లు బ్యూరో చీఫ్ అక్టోబర్ 13 నంది పత్రిక** విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలిచి, వారు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు.మంగళవారం పాలకొల్లు మార్కెట్ యార్డు ఆవరణలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కృషితో, ఏ ఐ ఎల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రూ.1 కోటి 10 లక్షల విలువైన సహాయ ఉపకరణాలను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి 365 మంది లబ్ధిదారులకు బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ వీల్‌చైర్లు, డిజిటల్ వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు, చేతితో నడిపే ట్రైసైకిళ్లు, నడకకు సహాయపడే పరికరాలు తదితర మొత్తం 530 సహాయ ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. వారికి అవసరమైన సహాయ ఉపకరణాలను అందించడం ద్వారా వారి రోజువారీ కార్యకలాపాలు సులభతరం కావడంతో పాటు, స్వతంత్రంగా తమ పనులు చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి అవసరాలను గుర్తించి తగిన సహాయం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సహాయ ఉపకరణాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, కుటుంబ సభ్యులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించేందుకు దోహదపడతాయని తెలిపారు. పాలకొల్లులో రూ 50 లక్షలతో ప్రారంభించిన సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని 1కోటి 10 లక్షలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం అంత ఈ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నికి ప్రయత్నం చేయడం జరుగుతుంది అన్నారు. విభిన్న ప్రతిభావంతులు కి గత ప్రభుత్వం కన్నా పెన్షన్ పెంచి అందజేయటం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పేర్కొన్నారు. ముందుగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, కలిసి పాలకొల్లు నియోజకవర్గస్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా అందజేసిన ఉపకరణాలను పరిశీలించారు. అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాస్ ను,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృశ్యాలువాతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు, అవసరమైన సహాయ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 365 మంది లబ్ధిదారులకు మొత్తం 530 సహాయ ఉపకరణాలు అందించడం జరిగింది. విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సమాజంలో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, తాహసిల్దార్ దుర్గా కిషోర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.







# మహానందిలో నవరాత్రి వైభవం..





## అన్నపూర్ణగా అభయమిచ్చి, చంద్రఘంటగా సింహ వాహనంపై భక్తులను కటాక్షించిన జగన్మాత

**మహానంది అక్టోబర్ 13 (నంది పత్రిక):–** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు రెండు విశేష రూపాలలో దర్శనమి చ్చారు. ఉదయం వేళ మూలమూర్తి శ్రీ కామేశ్వరి అమ్మవారు సకల ప్రాణులకు ఆకలి తీర్చే జగన్మాత అయిన శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు కనువిందు చేశారు. అన్నపూర్ణా దేవి రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని, ఈ రూపంలో ఆరాధించడం వల్ల ఇళ్లలో ధాన్యానికి, భోజనానికి ఎన్నటికీ లోటుండదని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకార్చన పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం అమ్మవారు సింహ వాహనాన్ని అధిరోహించి, 'చంద్ర ఘంట దుర్గా' రూపంలో దర్శనమిచ్చారు. చేతిలో గంట పట్టుకుని శత్రువులను భయపెట్టే వీర స్వరూపమై యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ, తనను నమ్ముకున్న భక్తుల పట్ల మాత్రం అత్యంత శాంతమూర్తిగా, కరుణామయిగా దర్శనమివ్వడం విశేషం. ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డిల సమక్షంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో వేదపండితులు రవిశంకర్ అవధాని బృందం, రుత్వికులు, మరియు అర్చకులు పూజా ఉభయదాతలచే చండీ హోమాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే భక్తులచే సామూహిక కుంకుమార్చన పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార మండపంలో అమ్మవారికి కనులపండువగా సహస్ర దీపాలంకరణ సేవ, అష్టవిధ మహా మంగళహారతులు సమర్పించారు. రాత్రి సింహ వాహనంపై అలంకృతురాలైన అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, పూజా కార్యక్రమాల దాతలు, దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.







## జిల్లాలో ఆరు మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, అక్టోబరు 13(నంది పత్రిక):–** నంద్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆరు మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ శేషన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 38 ప్రకారం నిర్దేశిత నిబంధనలను అనుసరిస్తూ వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), వెనుకబడిన తరగతులు (బీసీ), మహిళలు, అన్‌రిజర్వ్డ్ కేటగిరీల వారీగా వార్డుల రిజర్వేషన్లను నిర్ణయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల కేటాయింపు సందర్భంగా ఆయా కేటగిరీలకు వర్తించే నిబంధనలు, నిర్దేశిత శాతాలను పరిగణనలోకి తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తదుపరి చర్యలను చేపట్టేటప్పుడు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు

హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఎలక్ట్రిక్ గీజర్‌లో దాచి అక్రమంగా తరలిస్తున్న 7.750 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 2.71 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పక్కా సమాచారం అందుకున్న డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, అక్టోబర్ 12న బ్యాంకాక్ నుంచి వచ్చిన విమానంలో ప్రయాణించిన ఓ భారతీయుడిని అడ్డగించారు. అతని చెక్–ఇన్ బ్యాగేజీని తనిఖీ చేయగా, అందులో ఒక ఎలక్ట్రిక్ గీజర్ కనిపించింది. అనుమానంతో దాన్ని తెరిచి చూడగా, లోపల 73 ప్యాకెట్లలో పచ్చని పదార్థం బయటపడింది. నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా, అది గంజాయి అని నిర్ధారణ అయింది. దీంతో అధికారులు వెంటనే సదరు ప్రయాణికుడిని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) యాక్ట్, 1985 ప్రకారం అరెస్ట్ చేశారు. సరుకును మొత్తం సీజ్ చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## తాడేపల్లి గూడెం పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే పోలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం బ్యూరో చీఫ్ అక్టోబర్ 13 నంది పత్రిక** తాడేపల్లిగూడెం పట్టణ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక కడకట్ల లో రెండు కోట్ల రూపాయలు శాసనసభ్యులు సొంత నిధులు, మరియు దాతల విరాళాలు తో



మున్సిపల్ ఇండోర్ స్టేడియం ను శాసనసభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రారంభించారు. తొలిత లేబర్ అడ్డ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మరియు కలెక్టర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగమణి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంలో మున్సిపల్ ఇండోర్ స్టేడియం గత కొంతకాలంగా పనులు నత్తనడక సాగినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టేడియం ప్రారంభించడం చాలా మంచి విషయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్ప శ్రీ, ఆర్డీవో సూర్యరావు, తాసిల్దార్ సునీల్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0

### పథకం కింద మాజీ మావోయిస్టు కుటుంబానికి గృహ వసతి

### నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో కృష్ణవేణి నూతన గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, అక్టోబరు 13(నంది పత్రిక):–** జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టు బోయ కృష్ణవేణికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం ఏ వై) అర్బన్ 2.0 పథకం కింద ఇల్లు మంజూరైంది. నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో నిర్మించిన ఆమె నూతన గృహాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం ద్వారా గృహ వసతి కల్పిస్తోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సొంత ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు సురక్షితమైన నివాస సదుపాయం కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీడీ శ్రీహరి గోపాల్, డీఈ విజయ్ బాబు, ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ తదితర అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



## రైతులకు తోడ్పాటు అందించేందుకు రాయలసీమ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు

### అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో నమోదు

### ఉద్యాన పంటల సాగు నుంచి మార్కెటింగ్, ఎగుమతుల వరకు సహకారం

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13(నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలో ఉద్యాన రంగ అభివృద్ధికి, రైతుల ఆదాయ వృద్ధికి సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సుమారు 45 వేల హెక్టార్లలో విస్తరించిన ఉద్యాన పంటలకు మొక్కల పెంపకం నుంచి సాగు, కోత అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎగుమతుల వరకు అవసరమైన సాంకేతిక, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 15 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు రాయలసీమ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఉద్యాన రంగంలో ఆసక్తి కలిగిన అర్హులైన రైతులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కే) ఉద్యాన పంటల సాగు, నాణ్యమైన మొక్కల పెంపకం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా సూక్ష్మ సేద్యం, పంటల ఉత్పాదకత పెంపు, కోత అనంతర నిర్వహణ, శీతల గిడ్డంగులు, ప్యాక్‌హౌస్‌లు, రవాణా, మార్కెటింగ్, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్ల ఏర్పాటుపై ఆసక్తి ఉన్నవారి నుంచి వివరాలు సేకరించి నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యాన రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన నాటే పదార్థాలు, పంటల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలు, ఎగుమతులకు సంబంధించిన అవకాశాలను సమగ్రంగా అనుసంధానించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం, పంట కోత అనంతరం జరిగే నష్టాలను తగ్గించడం, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుపై ఆసక్తి కలిగిన రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు అక్టోబర్ 17వ తేదీలోగా తమ సమీప రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కే) లేదా గ్రామ ఉద్యాన సహాయకులను సంప్రదించి నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అమ్మవారి శాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడవ రోజు మంగళవారం నాడు ఆలయ అర్చకులు అమ్మవారిని శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కలిసస్థాపన, స్వస్తి పుణ్య వాచనము, గణపతి పూజ, నవగ్రహ మంటపారాధన నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు , ఆలయ సిబ్బంది ఈ ఉత్సంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రూ.4.50 కోట్ల వ్యయం తో

# రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత





**సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి**

**నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం.డి ఫరూక్**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13(నంది పత్రిక):–** :కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం.డి ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ రోడ్డు వరకు కిలోమీటరు 0/0 నుంచి 0/8 వరకు రూ.4.50 లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలక ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు, రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ రోడ్డు వరకు నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కిలోమీటరు 0/0 నుంచి 0/8 వరకు రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో నిధుల కొరత కారణంగా రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యమంత్రి ఆదేశాలు, సహకారంతో కేవలం తొమ్మిది నెలల కాలంలోనే రూ. 1,021 కోట్లు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గుంతలమయమైన రహదారులను ప్రయాణానికి అనుకూలంగా మార్చేందుకు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం సుమారు రూ. 26 కోట్లతో పనులు చేపట్టగా, ఇప్పటికే 70 నుంచి 80 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన భూసేకరణ, ఇతర పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. సిరివెళ్ల, రుద్రవరం ప్రాంతాల్లో గతంలో రహదారుల దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులకు వెళ్లేందుకు కూడా అవస్థలు పడాల్సిన పరిస్థితులు ఉండేవని ఈ సమస్యలను పరిష్కార దిశగా రహదారి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా, తాగునీరు, విద్యుత్ దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం బీసీ జనార్దన్ రెడ్డి కోరిన వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు చేపడుతున్నట్లు వివరించారు. పద్మావతి నగర్‌లో అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించి పనులు పూర్తి చేయడం జరిగిందని, స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, రహదారులు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నంద్యాల పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు అమృత్ పథకం కింద సుమారు రూ. 210 నుంచి 213 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాల కల్పన కోసం జలజీవన్ మిషన్ పథకం కింద పనులను చేపట్టినట్లు తెలిపారు.ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, తాగునీరు, విద్యుత్ దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి 'శ్రీ గాయత్రి దేవి' అలంకారంలోశ్రీ మహా లక్ష్మి అమ్మ వారు.





**బేతంచెర్ల అక్టోబర్ 13 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానం ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.13-10-2026 తేదీన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా, శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానంలో డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య పర్యవేక్షణ లో జరిగాయి.ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చక స్వాములు, మరియు భక్తులు అతిశయంగా మరియు ఘనంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మంగళవారం (13-10-2026) దేవస్థానంలో నిర్వహించిన విశేష పూజలు మరియు కార్యక్రమాలు:చతుస్థానార్చన: యాగశాలలో జరిగిన ఈ అర్చనలో క్రింది నాలుగు స్థానాలలో దైవత్వాన్ని ఆరాధించడం జరిగింది. కుంభం (కలశం): ప్రధాన కలశంలో మంత్ర పూరితమైన జలాన్ని ఉంచి, అందులోకి అధిష్టాన దేవతను ఆవాహన చేసి పూజిస్తారు. మండలం (చక్రం/యంత్రం): బియ్యం లేదా రంగుల పొడులతో వేసిన ప్రత్యేకమైన ముగ్గు (మండల లేఖనం) లేదా యంత్రంపై దేవతలను ఆవాహన చేస్తారు.అగ్ని (హోమ గుండం): యాగశాలలోని హోమ గుండంలో అగ్ని ప్రతిష్ఠ చేసి, అగ్ని దేవుని సాక్షిగా హవిస్సులను సమర్పిస్తూ అర్చన చేశారు.బింబం (విగ్రహం): ఆలయంలోని మూలవిరాట్ లేదా ఉత్సవ మూర్తుల (విగ్రహాల) రూపంలో భగవంతునికి నేరుగా పూజలు నిర్వహించారు విశేష తిరుమంజనం (మూలమూర్తి): ఈ ప్రత్యేక అభిషేకంలో భాగంగా స్వామి వారికి వరుస క్రమంలో వివిధ పవిత్ర సుగంధ ద్రవ్యాలతో అభిషేకంచేశారు.పంచామృతాలు: పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార.ఇతర ద్రవ్యాలు కొబ్బరి నీళ్లు, పసుపు నీళ్లు, చందనం (శ్రీగంధం), పచ్చకర్పూరం మరియు పవిత్ర నదీ జలాలు.ఈ అభిషేకం జరుగుతున్నప్పుడు అర్చకులు వేద మంత్రాలను, పంచసూక్తాలను (పురుష సూక్తం, శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, నారాయణ సూక్తం) మరియు దివ్య ప్రబంధ పాశురాలను పఠించడం జరిగింది.అర్చనారాధన: అర్చన చేసేటప్పుడు పూజారి భక్తుడి గోత్రనామాలు , నక్షత్రం మరియు రాశులను తెలుసుకొని (సంకల్పం) చెబుతూ, దేవుని అష్టోత్తర శతనామాలు (108 నామాలు) లేదా సహస్ర నామాలను (1000 నామాలు) పఠించడం జరిగింది. ప్రతి నామానికి ఒక పువ్వు, తులసి దళం, లేదా కుంకుమను స్వామివారిపై సమర్పించారు.వేదపారాయణం: సమాజ శ్రేయస్సు, శాంతి కోసం ప్రాచీన వేద పండితులు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అధర్వణ వేదాలలోని పవిత్ర మంత్రాలను స్వరయుక్తంగా పఠించడం జరిగింది.మూల మంత్రం: శ్రీ లక్ష్మీ నారాయణ హవనం:మూల మంత్రం: నిర్దిష్ట దైవానికి సంబంధించిన అత్యంత శక్తివంతమైన జప మంత్రం పఠించడం జరిగింది.శ్రీ లక్ష్మీ నారాయణ హవనం: సంపద, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం మరియు ముక్తి కోసం శ్రీమన్నారాయణుడు మరియు లక్ష్మీదేవిలను ఆవాహన చేస్తూ అగ్నిదేవుని ద్వారా హవిస్సులను (సమిధలు, నెయ్యి, ద్రవ్యాలు) సమర్పించే పవిత్ర హోమం జరిపించారు.సహస్ర దీపాలంకరణ సేవ: వేల సంఖ్యలో (సహస్రం అంటే 1000) ప్రమిదలలో దీపాలను వెలిగించి, ఆ దివ్యమైన వెలుగుల మధ్య ఉత్సవ మూర్తులను ఊయలలో ఉంచి జరిపే అత్యంత కంటికింపుగా ఉండే ఉత్సవ సేవ జరిగింది. లలితా సహస్రనామ కుంకుమార్చన: శ్రీ లలితా పరాభట్టారిక దేవి యొక్క 1000 నామాలను (లలితా సహస్రనామాలు) ఒక్కొక్కటిగా పఠిస్తూ, అమ్మవారికి లేదా యంత్రానికి శ్రేష్ఠమైన ఎర్రటి కుంకుమతో పూజ చేయడం జరిగింది. 'శ్రీ గాయత్రి దేవి' అలంకారం, వాహన సేవ: అలంకారం: దేవీ నవ రాత్రులలో అమ్మవారిని చిన్నారి రూపమైన, శక్తివంతమైన 'శ్రీ గాయత్రి దేవి'గా పట్టు వస్త్రాలు, ఆభరణాలు మరియు పూలతో అలంకరించడం జరిగింది. వాహన సేవ: అలంకరించిన ఉత్సవ మూర్తిని ప్రత్యేకమైన వాహనం (సింహ, హంస, గరుడ మొదలైనవి) పై వేంచేపు చేసి ఆలయ ప్రాంగణంలో లేదా వీధులలో ఊరేగించడం జరిగింది.



## న్యూయార్క్‌లో మహమ్మద్ యూనస్‌కు ఘోర అవమానం

బంగ్లాదేశ్ మాజీ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ మహమ్మద్ యూనస్‌కు అమెరికాలో చేదు అనుభవం ఎదురైంది. న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్. కెన్నడీ (జేఎఫ్‌కే) అంతర్జాతీయ విమానాశ్రయంలో కొందరు బంగ్లాదేశ్ ప్రవాసులు ఆయనను అడ్డుకుని, తీవ్ర పదజాలంతో నిరసన వ్యక్తం చేశారు. యూనస్‌ను 'టెర్రరిస్ట్' అని సంబోధిస్తూ, బంగ్లాదేశ్‌లో వేలాది మంది మరణానికి ఆయనే కారణమని, అక్కడ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఘాటుగా ఆరోపించారు.

ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్టోబర్ 12న దోహా నుంచి ఖతార్ ఎయిర్‌వేస్ విమానంలో న్యూయార్క్ చేరుకున్న యూనస్‌ను, టెర్మినల్ 8 వద్దకు రాగానే కొందరు నిరసనకారులు చుట్టుముట్టారు.

## ఎన్నికలు ఉన్నా లేకపోయినా అభివృద్ధి ఆగదు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**రూ.1.05 కోట్లతో బత్తలూరు అభివృద్ధి పనులు**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13, నంది పత్రిక** మండలంలోని బత్తలూరుతో పాటు శాంతినగరం, విజయనగరం, బృందావనం, నందింపల్లె గ్రామాలలో సుమారు రూ. 1.05 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం బత్తలూరులో ఆమె పర్యటించి, ప్రారంభోత్సవాలు, ఇతర పనులకు భూమి పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఐదేళ్లపాటు జరగని అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు కనిపించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నాం అన్నారు. బత్తలూరులో మారెమ్మ గుడి నుంచి శ్మశానానికి వెళ్లే రహదారి నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలతో భూమిపూజ చేశామని, త్వరలోనే ఈ రహదారి పనులను పూర్తి చేస్తాం అన్నారు. బత్తలూరు గ్రామాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు





## కేంద్రంపై ఉమ్మడి పోరాటం.. మోదీ, షా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది: రాహుల్ గాంధీ

**ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తమ పోరాటం ఆగదని స్పష్టం చేసిన విపక్షాలు**

**నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదా రద్దును తీవ్రంగా ఖండన**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్**

**రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించిన కూటమి నేతలు**



ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విపక్షాలు మంగళవారం స్పష్టం చేశాయి. న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు ఎలాంటి పాత్ర పోషించినా, పోషించకపోయినా తమ ప్రతిఘటన ఆగదని తేల్చిచెప్పాయి. నిరసనల వేదికగా జంతర్ మంతర్‌కు ఉన్న గుర్తింపును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీతో పాటు ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) సహా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు కీలక నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల అనంతరం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు రాహుల్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మాకు సుప్రీంకోర్టు, ప్రధాన న్యాయమూర్తి, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవం ఉంది. వారు తమ బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాం. ఏ వ్యవస్థ స్పందించినా, స్పందించకపోయినా మా రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుంది, అంతిమంగా విజయం సాధిస్తుంది" అని అన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసి అంత సులభంగా తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఓట్ల దొంగతనానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. "ఈ కుట్రకు ప్రధాన రూపశిల్పి మోదీ కాగా, అమలు చేసిన వ్యక్తులు అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ అని, వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని వారు గ్రహించాలి. వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని హామీ ఇస్తున్నాం" అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జంతర్ మంతర్‌పై పోరాటం** నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదాను ప్రభుత్వం రద్దు చేయడాన్ని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వంలోని భయం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విమర్శించారు. జంతర్ మంతర్‌ను తిరిగి దక్కించుకోవడానికి పోరాడతామని సీపీఐ నేత డి. రాజా ప్రకటించారు. రాబోయే రోజుల్లో 'ఇండియా' కూటమి చేపట్టే ప్రతీ కార్యక్రమంలోనూ జంతర్ మంతర్ వైపు మార్చ్ చేసే ప్రయత్నం ఉంటుందని కూటమి వర్గాలు తెలిపాయి. సీపీఎం పొలిట్‌బ్యూరో సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించింది. శాంతియుత నిరసన హక్కును బలహీనపరిచేందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నేతలు సైతం బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగం ప్రమాదంలో పడటంతోనే ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమయ్యాయని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. 'ఓట్ల దొంగతనం'లో పాలుపంచుకున్న జ్ఞానేశ్ కుమార్, ఇతర అధికారులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని తృణమూల్ నేత సాగరిక ఘోష్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఈసీని పదవి నుంచి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు.

## విజయవాడలో తెలుగులో ప్రసంగించిన సీఎం విజయ్..

తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్.. విజయవాడలో తెలుగులో ప్రసంగించి అందరి హృదయాలను గెలుచుకున్నారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో అట్టహాసంగా జరుగుతున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0' వేడుకలకు ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్, కాస్త తడబడుతూనే తెలుగులో మాట్లాడటం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "అందరికీ నమస్కారం. మిమ్మల్ని అందరినీ కలిసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అంటూ విజయ్ తన ప్రసంగాన్ని మొదలుపెట్టగానే అక్కడున్న యువత కేరింతలతో హోరెత్తించారు. తన పర్యటన ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, "నదుల అనుసంధానం గురించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో చర్చించేందుకు విజయవాడ వచ్చాను" అని స్పష్టం చేశారు. తన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తనను ఆహ్వానించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, విజయవాడ ఉత్సవ్‌తో నగరంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొందని నిర్వాహకులను అభినందిం చారు. తమిళనాడు సీఎంగా గెలిచిన తర్వాత విజయ్ మొదటిసారి విజయవాడ రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, దేశం బాగుపడాలని చంద్రబాబు అన్నారు. ఈ వేడుకలకు హాజరైన సీఎం విజయ్‌కు, కళాకారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# లంచాల్లో మనం విశ్వగురువులం!

ప్రతివారం ఇద్దరో ముగ్గురో ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నారు. సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో చట్టాన్ని ఉల్లంఘించడానికో, తప్పులు చేయడానికో లంచం అడుగుతారు. కానీ, చట్టబద్ధంగా చేయాల్సిన పనిని నిర్వర్తించడానికి సైతం లంచం డిమాండ్ చేసే సంస్కృతి మన దేశంలో మాత్రమే కనిపిస్తోంది! మన ప్రభుత్వోద్యోగులు తాము నిర్వర్తించాల్సిన అధికారిక బాధ్యతను వ్యక్తిగత ఆదాయ మార్గంగా మార్చుకుని, లంచం ఇవ్వగలిగే వారికే సేవలు అందించడం ప్రారంభించి చాలా కాలమైంది. నిత్యం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చే సామాన్యులకు ఈ అవినీతి తీవ్రత, దాని విస్తృతి ఎంత దారుణంగా ఉన్నాయో స్పష్టంగా తెలుసు. సమాజంలో మధ్యతరగతి వర్గానికి ఈ అవినీతి అసలు ఒక సమస్యగానే కనిపించకపోవచ్చు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కోట్లు వెచ్చించి గేటెడ్ కమ్యూనిటీల్లో ఇళ్లు కొంటున్నారు, పిల్లలను విదేశాల్లో చదివిస్తున్నారు, నూతన దంపతుల హనీమూన్‌ను మాల్దీవులలో ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ కేవలం తమ నెల జీతంతోనే సాధించామని చెప్పే స్థితి లేదు. మరోవైపు, 'ఇప్పటికీ అద్దె కొంపలోనే ఉన్నాం' అని ఆవేదన చెందే గృహిణి, తన భర్త నిజాయితీని మెచ్చుకోవడానికి బదులు అతని చేతగానితనాన్ని ఎత్తి చూపుతుంది. 'కుటుంబంలో ఒక్కరికి సర్కారీ కొలువు వస్తే, వంశమంతా బాగుపడింది' అనే మెచ్చుకోలు వెనుక బినామీ ఆస్తులు, అవినీతి సంపాదనతో కూడిన లోతైన లంకె దాగి ఉంది 'ఆ ఐఏఎస్ అధికారి మంచి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు' అనే వార్తలు, సమాజంలో అవినీతి ఏ స్థాయిలో సాధారణీకరణ అయిందో చాటి చెబుతున్నాయి. 'ఆదాయం వచ్చే సీటు మారితే నెలకు లక్షల్లో నష్టం జరుగుతుంది' అనే వారిలో, లంచాన్ని తమ హక్కుగా భావించే తీరు కనిపిస్తుంది. 'అందరూ చేసే పనే కదా!' అనే మాటలో అవినీతికి సమర్థన లభిస్తుండగా.. 'నేనొక్కడినే తిన్నానా? పైన ఉన్న వారికీ తినిపించలేదా?' అనే వాదనల్లో అవినీతి ముఠాల అక్రమ వలయం స్పష్టమవుతోంది. 'నీతిగా ఉండటానికి నేనేమైనా గాంధీనా?' అనే సమాధానం చూస్తే, నేటి సమాజంలో నిజాయితీ ఎంత అరుదైన విషయంగా, చులకనగా మారిపోయిందో అర్థమవుతుంది. పదవీ విరమణ చేసిన తరువాత గౌరవంగా విశ్రాంతి తీసుకోకుండా, ఎన్నికల వైపు లంఘించేవారు దానిని ఒక సహజ పరిణామంగా చిత్రీకరిస్తున్నారు! ఇటువంటి వారు రాజకీయాల్లో చేరుతున్నంత కాలం, ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకమని నమ్మడం కష్టం. అలాగే, విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చి కోట్లు ఆర్జించిన వ్యక్తులు, సేవ చేయడానికే రాజకీయాల్లోకి వస్తున్నారని ఎవరూ నమ్మడం లేదు. నీతిగా బతకడం అంటే జీవితంలో ఓడిపోవడమే అని భావించే సమాజంలో, అధికారంలో ఉన్నవారు పదే పదే గెలుస్తుంటే వారు లంచాలు తిననట్టా? లేదా ఇతరులకు తినిపించనట్టా? మనకు చూపిస్తున్న దృశ్యం వెనుక ఉన్న వాస్తవాన్ని ఎందుకు



గుర్తించలేకపోతున్నాం? ఏదైనా ఒక శాఖలోని ఉద్యోగి అవినీతి సొమ్ముతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినప్పుడు 'ఇది మా శాఖకు ఎంతో చెడ్డపేరు తెచ్చిపెట్టింది' అని బహిరంగంగా ఖండించిన మంత్రులు ఉన్నారా? లేరు. వారి ఈ మౌనం వెనుక దాగి ఉన్న నిండు సత్యాలేమిటి? ఒక లాభసాటి పదవిని ఎలా దక్కించుకోవాలో, ఆ సీటులో కూర్చుని ఎవరు ఏ స్థాయిలో చెలరేగిపోతున్నారో సంభ్రమాశ్చర్యాలతో చర్చించుకునే ముఠాలకు అధికార కారిడార్లలో కొదవలేదు. అవినీతిని ఒక కళాత్మక నైపుణ్య స్థాయికి తీసుకెళ్లిన వారి పట్ల సమాజంలోనూ, తోటి అధికారుల్లోనూ ఒక రకమైన గౌరవం పెరిగిపోతోంది. ప్రత్యేక శిక్షణ లేకుండానే లంచాల ఆర్జనలో ఇటువంటి 'నైపుణ్యం' సాధించడం సాధ్యం కాదు. ఇలాంటి అధికారులకు ఇతర శాఖల నుంచి కూడా తీవ్రమైన డిమాండ్ ఉంటుంది! నిబంధనలను పక్కనపెట్టి నిధులు రాబట్టగల నేర్పరులైన ఇటువంటి అధికారులను వెతికి మరీ మంత్రుల పేషీల్లో ప్రత్యేక అధికారులుగానో, సలహాదారులుగానో నియమించుకుంటున్నప్పుడు.. సాదాసీదా ఉద్యోగి మాత్రం మేతమేయకుండా గట్టు మీద కూర్చుంటాడా? నిఘా వ్యవస్థలు కునుకు తీస్తున్నప్పుడు ఆ ఉద్యోగి హఠాత్తుగా కోట్లు పోగేసినట్టు చెప్పడం కుదురుతుందా? 'వేల కోట్లు కొల్లగొట్టిన బడా తిమింగలాలను వదిలేసి, కేవలం వందల కోట్లు కూడబెట్టిన చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు' అనే విమర్శ ఇక్కడ సత్యానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతేకాదు, 'ఒకవేళ నిజంగా అవినీతి ప్రక్షాళన మొదలుపెడితే అసలు ఎంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించగలం? అందుకే ఒక పరిమితి దాటకుండా అవినీతిని అదుపు చేయడమే ప్రభుత్వ బాధ్యత' అంటూ ఒక అగ్రనేత చేసే ప్రకటనలోని నిజాయితీని చూడాలి. వంద రూపాయల లావాదేవీలో పది రూపాయల అవినీతి ఆమోదయోగ్యమే అయితే.. అదే ప్రాతిపదికన లక్ష కోట్ల బడ్జెట్‌లో పదివేల కోట్ల అవినీతి కూడా సహజంగానే ఆమోదనీయం అవుతుంది కదా? అణగారిన వర్గాలు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని పడే ఆరాటం కేవలం సామాజిక గుర్తింపు కోసమే అయి ఉంటే ఎంత బాగుండేదో! అధికారం అనేది ప్రజలందరి ఉమ్మడి వనరు అని, పుట్టుక నుంచి చావు వరకు సామాన్యుడికి దాంతో అవసరం పడుతుందనే స్పృహ అందరికీ ఉంది. కానీ అదే సమయంలో, ప్రభుత్వంపైనే పూర్తిగా ఆధారపడే బలహీన వర్గాల కష్టార్జితాన్ని అధికార బలంతో ఎలా ఒడుపుగా పిండుకోవచ్చో అనే తెలివితేటలు కూడా ఉద్యోగులలో పెరిగిపోతున్నాయి. అవినీతిని అర్థం చేసుకోవడానికి దానికి ఉన్న సామాజిక సందర్భాన్ని కూడా పరిశీలించాలి. నేటి మధ్యతరగతిని ఒక కొత్త ఆకర్షణల ప్రపంచం ఆహ్వానిస్తోంది. అయితే అది శ్రీశ్రీ ఊహించిన 'మరో ప్రపంచం' కాదు. భౌతిక సుఖాలు, విలాసవంతమైన జీవితపు కొత్త రుచుల ప్రపంచం! ఫామ్‌హౌస్‌లు, విదేశీ విద్యలు, అట్టహాసంగా జరిగే డెస్టినేషన్ వెడ్డింగ్‌లు వారిని ఊరిస్తున్నాయి. థాయ్‌లాండ్, వియత్నాం, దుబాయ్, లాస్ ఏంజెల్స్ వంటి విదేశీ తీర్థాల నుంచి.. మానససరోవరం, అయోధ్య, కేదారనాథ్, పశుపతినాథ్‌ల ఆధ్యాత్మిక గమ్యస్థానాల వరకు అన్నీ ఆకర్షిస్తున్నాయి. కేవలం సాధారణ ఉద్యోగాల నెలసరి జీతాలతోనే ఈ ఖరీదైన గమ్యాలను చేరుకోవాలనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఒకవైపు ఇటువంటి విలాసవంతమైన జీవనశైలిని ప్రోత్సహించి, ఆరాధించి, సమాజంలో గౌరవాలు కట్టబెడుతూ.. తీరా ఆ హోదా కోసం అక్రమంగా నోట్ల కట్టల శిఖరాలను అధిరోహించిన వారిని 'నూరు తప్పులు చేశారు' అని వేలెత్తి చూపడం తర్కానికి అందని విషయం. నిజానికి నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం చుట్టూ తిరిగే కథలు చాలా మందికి స్ఫూర్తిని ఇస్తున్నాయేమో చూడాలి. వ్యవస్థ తనకు లేని విశ్వసనీయతను ఉన్నట్టు ప్రదర్శించడానికి చేసే ప్రయత్నం ఫలిస్తున్న దాఖలా లేదు. కెమెరాల ముందు నోట్ల కట్టలను లెక్కించడం సులభమే కావచ్చు కానీ, ఆ సంపద వెనుక ఉన్న సూత్రధారులను, బినామీ వ్యవస్థల అసలు రూపాన్ని బయటకు తీయడం అంత తేలిక కాదు. 'అయినప్పటికీ రైడుకు పోయిరావలెను...' అంటూ సాగే ఈ విఫల నాటకాన్ని రక్తి కట్టించడం సాధ్యం కాదు. ఈ ముసుగు నాటకం ఆడక తప్పకపోవచ్చు. కానీ, జీవితంలో ఎదగడం అంటే కేవలం ఆస్తులు, సంపద పోగేయడమే అని భావించే నైతిక దారిద్ర్యం ఉన్నంత కాలం.. సమాజం అనివార్యంగా ఈ అవినీతి సుడిగుండంలోకి జారిపోతూనే ఉంటుంది. తప్పని తెలిసే ఈ తంతు సాగిపోతోంది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే రాజోద్యోగులు పాల్పడే నలభై రకాల అక్రమాలను 'అర్థశాస్త్ర' కర్త కౌటిల్యుడు గుర్తించాడు. అయితే, నాటి ఆ ఘనమైన వారసత్వాన్ని నేడు యథావిధిగా కొనసాగిస్తున్న వారిని సమాజం జాతిరత్నాలు అంటుంటే, చట్టం మాత్రం మొక్కుబడిగా 'అవినీతిపరులు' అంటోంది. ఇదంతా ఎవరికి తెలియదు? అందరికీ తెలిసిన విషయం ఎందుకు చెప్పాలి? అన్యాయం జరుగుతున్నప్పుడు చూసి కూడా మౌనంగా ఉండేవారికి, అన్యాయానికి పాల్పడిన వారి కంటే ఎక్కువ శిక్ష పడాలని ద్రౌపది అంటుంది. దుర్యోధన దుశ్శాసనులు మదంతో అన్యాయానికి ఒడిగడుతుంటే.. ఆ అన్యాయం తమ కళ్లెదుటే జరుగుతున్నా భీష్మాచార్యులు, ద్రోణాచార్యులు మౌనంగా ఉండిపోవడం మరింత తీవ్రమైన నేరమని మహాభారతం వాదిస్తుంది. లంచం తీసుకునే సాధారణ ఉద్యోగి నేరస్థుడే కావచ్చు, కానీ వ్యవస్థకు ఆమోదయోగ్యంగా మారిపోయిన ఈ సామాజిక రాజకీయ అవినీతి సంస్కృతి ముఖ్యంగా పేదలకు ఎంతో ప్రమాదకరమైనది!

# బహుజన బతుకమ్మ.. ఉత్సవం కాదు ఉద్యమం



పదహారవ ఏటకు చేరిన బహుజన బతుకమ్మ ఈ ఏడాది దాశరథి స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కానీ వర్షాభావం వల్ల గూడూరు చెరువు నిండలేదు. అందుకే బహుజన బతుకమ్మను ఒక పంటల పండుగగా జరుపుకోవాలని ఎల్లంపేటకు మార్చాల్సి వచ్చింది. అమెరికాభారత్ మధ్య అసమాన వాణిజ్య ఒప్పందాలతో మన దేశ మార్కెట్లోకి ప్రవాహం లాగా వచ్చి పడుతున్న పాల ఉత్పత్తులు, చీజ్, సోయాబీన్.. మన రైతుల వెన్నెముక విరవనున్నాయి. అందుకే రైతాంగంతో భుజం కలుపుతూ ఆహార స్వావలంబన కోసం తెలంగాణ నవధాన్యాల సంస్కృతిని పునరుద్ధరించడమే సరైన ప్రత్యామ్నాయం అవుతుంది. తెలంగాణలోని వైవిధ్య పంటలు, చిన్న చిన్న కమతాలు, బహుజన సమూహాలు చిన్ననీటి వనరులను ఎత్తిపడితేనే కార్పొరేటీకరణను ప్రతిఘటించగలుగుతాం. ఇందుకోసం శ్రమజీవులైన దళిత బహుజనులను ఐక్యం చేయడానికి ఆటంకంగా ఉన్న సాంస్కృతిక సామాజిక అసమానతలపై బహుజన బతుకమ్మ పోరాడుతున్నది. బతుకమ్మకు ఎవరూ అంటరానివారు కాదని చెబుతూ దళితవాడలోంచి బయలుదేరుతున్నది. 'దళితులను ఐక్యం చేయండిదళితులతో ఐక్యంకండి' అనే ఒక విప్లవ నినాదాన్ని ఊరూవాడల ఐక్యతగా అభివర్ణిస్తూ ఆచరిస్తున్నది. బతుకమ్మ ఒక పంటల పండుగ. బహుజన బతుకమ్మ ఒక సాంస్కృతిక ఉద్యమం అని చెబుతున్నాం. బతుకమ్మ పంటల పండుగ అని చెప్పడం... గతించిన పెద్దలకు పితరుల అమావాస్య (పెత్తరామాస) నాడు కొత్త పంట బియ్యం సమర్పించడంతో మొదలవుతుంది. కుటుంబ పెద్దలకు ఇష్టమైన ఆహారాన్ని వండి, వారికి నైవేద్యంగా సమర్పించి దానిని బతికున్న ఇంటి పెద్ద ఆరగించడంతో ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమవుతుంది. ఆ విధంగా ఎంగిలిపూల బతుకమ్మలకు ముందు బాలికలు తొమ్మిది రోజులు ఆడుకునే మట్టి బొడ్డెమ్మలు కేరళంలో జరిగే ఓనం పండుగ అలంకరణలతో పోలి ఉంటాయి. భూమిలోకి తొక్కేసిన బలి చక్రవర్తిని కేరళం ప్రజలు ఆ భూమిలో నుంచి తీసుకున్న మట్టిబొడ్డెమ్మలుగా (అవన్నీ అమరుల స్తూపాకారాల్లా ఉంటాయి) అలంకరించి అయిదు రోజులకు నీళ్లలో నిమజ్జనం చేస్తారు. మట్టి బొడ్డెమ్మ, పూల బతుకమ్మ, నీళ్లు, సద్దులు... ఇవన్నీ వ్యవసాయ నాగరికతకు సంబంధించిన ఆనవాళ్లే. వీటికి తోడు బోనాలు. ఇవన్నీ స్త్రీల ఆధారిత పండుగలుగా ఎందుకున్నాయి? స్త్రీల పునరుత్పత్తికివ్యవసాయోత్పత్తికి ఉన్న సంబంధం ఏమిటి? స్త్రీల పునరుత్పత్తి మాత్రమే కొనసాగిన మాతృస్వామిక సమాజం తర్వాత మొదలైన తొలి సమాజమే వ్యవసాయోత్పత్తితో ప్రారంభమైంది. అది పారిశ్రామికోత్పత్తిగా మారి, కృత్రిమ మేధ (ఏఐ) రంగంగా మారినా, మనిషి ఆహారాన్ని తినడం మానలేదు. ఆహారంగా అందివచ్చిన పంటలకు పండుగను చేయడం ఆగలేదు. పంటల పండుగలో ఆ పంటలకు మూలమైన శ్రమజీవుల్లో కొందరిని అంటరానివారిగా చూసే దురాచారాలు ఇప్పటికీ ఉన్నాయి. వాటిని మార్చాలి. దొరల గడీల ముందు ఆడే కాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పతాకగా ఎగరేసి విజయం సాధించేదాకా బతుకమ్మలతో ఎన్నో అనుభవాలున్నాయి. స్వరాష్ట్రంలో దీనిని రాష్ట్ర పండుగగా, తంగేడు పువ్వును రాష్ట్ర పుష్పంగా ప్రకటించే వరకు ఎన్నో పరిణామాలున్నాయి. పితృస్వామ్యాన్ని ప్రశ్నించడం, సామాజిక న్యాయాన్ని సాధించడం, ఆచారాలను ప్రజాస్వామీకరించడం, ఆహార స్వావలంబన కోసం నవధాన్య సంస్కృతిని ఎత్తిపట్టడం, సామ్రాజ్యవాద జోక్యాన్ని ఎదిరించడం, పర్యావరణాన్ని రక్షించడం వంటి అనేక అంశాలను బహుజన బతుకమ్మ గత పదిహేనేళ్లుగా లేవనెత్తుతోంది. భారతదేశపు విశిష్ట దోపిడీ రూపంగా ఉన్న కుల వ్యవస్థతో బహుజన బతుకమ్మ దాదాపు తలపడుతున్నది. పదహారేళ్లుగా 250కు పైగా కేంద్రాల్లో మేం చేస్తున్న పోరాటం ఇప్పటికీ ఒక ప్రజా ఉద్యమ రూపం తీసుకోలేదు. ఈ పోరాటాన్ని విస్తృతపరచడానికి ప్రతి గ్రామానికొక కార్యకర్త అవసరం. అలాగే దీని కొనసాగింపుగా అందుకోవడానికి రైతుకూలీ రంగం, స్త్రీ విముక్తి రంగం, కుల నిర్మూలనా రంగం, ప్రత్యేకించి జెన్ జీ తరం ముందుకు రావడం కూడా అవసరం. గ్రామీణ స్వయం సమృద్ధి అనే అంశాన్ని లేవనెత్తుతూ ఈ దఫా భూముల పంపకంనీటి పెంపకంపర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలను లేవనెత్తుతున్నాం. ఆదివాసులు డిమాండ్ చేస్తున్నట్టు నాగరిక సమాజం కూడా జల్‌జంగల్‌జమీన్ లాంటి అంశాలను, ఆహార స్వావలంబనను లేవనెత్తాలి. సాంస్కృతిక రంగంలో జరిగే కుల, వర్గ పోరాటాలను సమాజంలో జరిగే కుల, వర్గ పోరాటాలతో అనుసంధానం చేసే దిశగా ఆలోచనాపరులు ముందడుగు వేయాలి. తెలంగాణ బతుకమ్మ 'సద్దుల్లో' నవధాన్యాలున్నట్లే, కేరళం ఓనం 'సద్య'లో కొబ్బరి వంటకాలుంటాయి. అయితే ఓనం కులమతాలకతీతంగా లౌకిక పండుగగా జరుపుకుంటారు. విశ్వవ్యాప్తమైన బతుకమ్మను లౌకిక పండుగగా తీర్చిదిద్దుకోవాల్సిన సమయంలో, బతుకమ్మను నిలువెత్తు దేవతగా చిత్రించి, మరింత మతమయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏకత్వంలో భిన్నత్వంగా, గంగాజమునా తహజీబ్‌గా ప్రసిద్ధిగాంచిన తెలంగాణ సమాజం వివేకంతో అడుగులేయాల్సిన సందర్భం ఇది. బహుజన బతుకమ్మ కేవలం ఉత్సవం మాత్రమే కాదుఉద్యమం కూడా.

# తిరుమల తిరుపతికి శాశ్వత తాగునీటి పథకమేదీ?

ప్రపంచం నలుమూలల నుంచి యాత్రికులు తిరుమలతిరుపతికి వస్తుంటారు. దక్షిణాది రాష్ట్రాల సమావేశాలను కేంద్ర ప్రభుత్వం తిరుపతిలోనే నిర్వహిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు తిరుపతిలో జరుగుతాయి. ఇంతటి ప్రాచుర్యం గల పట్టణానికి శాశ్వత తాగునీటి వసతి లేదు. తిరుపతిలో దాదాపు లక్ష ఇళ్లకు తాగునీరు సరఫరా చేయాలి. తిరుమలకు ప్రతిరోజూ లక్ష మంది వరకూ యాత్రికులు వస్తుంటారు. తిరుమల, తిరుపతిలలో ప్రతి యాత్రికుడు కనీసం మూడు రోజులు గడుపుతాడు. ఇక తిరుపతి కార్పొరేషన్‌ను విస్తరిస్తే పలు గ్రామాల తాగునీటి బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్‌పై పడుతుంది. నిన్న మొన్నటి వరకు ఇది స్మార్ట్ సిటీ జాబితాలో ఉంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ పట్టణాన్ని 'ప్రగతి' పథకం కింద ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతికి శాశ్వత ప్రాతిపదికన తాగునీటి వసతి ఉండి తీరాలి. గమనార్హమైన అంశమేమంటే తిరుమలలో ఉండే మినీ జలాశయాలను మినహాయిస్తే తిరుమల తిరుపతి దాహార్తిని తీర్చే ప్రధానమైన వనరు కల్యాణి డ్యామ్. దీని నీటి నిల్వ సామర్థ్యం 0.910 టీఎంసీలైతే, వర్షాభావంతో ఈ ఏడాది అక్టోబరు 5 నాటికి అందులో కేవలం 0.204 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. దురదృష్టం కొద్దీ వర్షాభావంతో పాటు ఎల్‌నినో కూడా వచ్చే సంవత్సరం వరకూ కొనసాగితే తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం పరిస్థితి ఏమిటి? కేవలం కండలేరు జలాశయంపై ఆధారపడాలి. అందులోనూ 68 టీఎంసీలకు ప్రస్తుతం 17 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. క్రమంగా డెడ్ స్టోరేజ్‌కి చేరుతోంది. తిరుమల తిరుపతి శాశ్వత తాగునీటి పథకంపై ఇంజినీరింగ్ అధికారులు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ, టీటీడీ బోర్డు గానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమగ్రంగా వివరించినట్లు లేదు. ప్రజాప్రతినిధులు తమ అవసరాల రీత్యా అనేక ప్రతిపాదనలు చేస్తుంటారు. కానీ వాటి సాధ్యాసాధ్యాలు, సాంకేతిక ఇబ్బందులను ఇంజినీరింగ్ అధికారులు ముఖ్యమంత్రికి సవివరంగా నివేదించాలి. ప్రధానంగా ఇంజినీర్ ఇన్ చీఫ్ జాగరూకత వహించాలి. 2025 జూన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా గాలేరునగరి రెండో దశలో భాగంగా బాలాజీ రిజర్వాయర్ ద్వారా తిరుమల తిరుపతి ప్రజల దాహార్తిని తీరుస్తామని ప్రకటించారు. అంతేకాదు, ఏర్పేడు సమీపంలో గల మేర్లపాక చెరువు నుంచి కండలేరు జలాలను ఎత్తిపోతల ద్వారా బాలాజీ రిజర్వాయర్‌లో నింపుతామని ప్రకటించారు. సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లెలో చంద్రబాబు మకాం చేసినప్పుడు కూడా హంద్రీనీవా ఫేజ్2లో భాగమైన నీవా కాలువ నుంచి రూపొందించిన పథకం ద్వారా కృష్ణా జలాలను కల్యాణి జలాశయంలో నింపుతామని ప్రకటించి, పునాది రాయి వేశారు. ఇటీవల టెండర్లు కూడా పిలిచారు. ఇదిలా ఉండగా ఈ మధ్య మదనపల్లిలో జరిగిన రాయలసీమ రైజింగ్ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని ప్రకటించారు. అసలు తిరుమల తిరుపతి తాగునీటికి ఏ పథకం ఉద్దేశించారు? వాస్తవంలో, జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించే సమయంలో ఆయా శాఖాధికారులు స్థానిక అంశాలపై ఫీడింగ్ ఇస్తారు. అలా అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆయా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి తాగునీటి అవసరాలకు రెండు రిజర్వాయర్లను అమలులోకి తెచ్చే విధానపరమైన నిర్ణయం తీసుకున్నదా? అదే నిజమైతే ముఖ్యమంత్రి విధిగా ప్రకటించేవారు. అంతేకాదు, హంద్రీనీవా నీళ్లు కల్యాణి డ్యామ్‌కు రావాలంటే ఏడెనిమిది ఎత్తిపోతల ద్వారా, రమారమి 700 కిలోమీటర్ల దూరం నుంచి రావాలి. బహుశా ఆంధ్రప్రదేశ్‌లోనే ఏ పట్టణానికీ ఇలాంటి తరహాలో తాగునీటి పథకం అమలు జరగలేదేమో. ఇంజినీరింగ్ అధికారులు ముఖ్యమంత్రికి సాంకేతిక సంబంధమైన చిక్కులను వివరించి ఉంటే ఆయన అంగీకరించేవారు కాదేమో. ఒకవేళ ఇంతకు మించి వేరే అవకాశం లేదా పథకం లేకపోతే తప్పనిసరిగా దీన్నే అంగీకరించాలి. మరోవైపు 300 కిలోమీటర్ల దూరంలో, పూర్తి గ్రావిటీతో బాలాజీ రిజర్వాయర్ గురించి ముఖ్యమంత్రి పలుమార్లు ప్రకటించి ఉన్నారు. ఇంత గందరగోళం జరుగుతూ ఉంటే తిరుపతి ఎమ్మెల్యేతో పాటు మేయర్ పదవి కోసం ప్రయత్నిస్తున్న నేతలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటమే విషాదం. గాలేరునగరి సుజల స్రవంతి పట్టాలెక్కిన 2006లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన రెండో దశకు 10 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయి. ప్రతిపాదించిన ఏడు రిజర్వాయర్లలో మూడు టీఎంసీల సామర్థ్యంతో బాలాజీ రిజర్వాయర్ కూడా ఉంది. ఇందులో ఒక టీఎంసీ నీళ్లు తిరుమల తిరుపతి శాశ్వత



తాగునీటికి ఉద్దేశించారు. అప్పట్లో టెండర్లు పూర్తయినా తట్టెడు మట్టి కూడా పడలేదు. రాష్ట్ర విభజనానంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత కదలిక వచ్చింది. పాత కాంట్రాక్టర్ల స్థానంలో కొత్తవారు వచ్చారు.

250 కోట్ల వ్యయంతో ఉన్న బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం ప్రస్తుతం ఎటూకాకుండా ఉంది. దాదాపు 50 కోట్ల రూపాయల పనులు జరిగాయి. ఫస్ట్ ఫేజ్‌కు అటవీశాఖ అనుమతి కూడా లభించింది. అయితే 2019లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క జీవోతో రాష్ట్రంలోని 350 టెండర్లు రద్దు చేశారు. ఇందులో ఆయన తండ్రి వై.యస్ రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిన టెండర్లు కూడా ఉన్నాయి. ఇలా రద్దయిన టెండర్లలో నిర్మాణంలో ఉన్న బాలాజీ రిజర్వాయర్‌తో పాటు గాలేరునగరి రెండో దశకు చెందిన అన్ని టెండర్లూ ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలు గడచినా యథాస్థితే కొనసాగుతోంది. ఇటీవల ప్రతిపాదనకు వచ్చిన హంద్రీనీవా పథకానికి టెండర్లు పిలిచారు. ఏళ్ల తరబడి నానుతూ ఉన్న బాలాజీ రిజర్వాయర్ మాత్రం ముఖ్యమంత్రి ప్రకటనలకు, కాగితాలకే పరిమితమైంది. గాలేరునగరి పథకంలో... కడప జిల్లాలోని గండికోట జలాశయం 26 టీఎంసీల సామర్థ్యంతో నిర్మితమైంది. ఇక్కడ ఎప్పుడూ నీళ్లు ఉంటున్నాయి. నీటి ఎద్దడి రోజుల్లో కూడా 300 కి.మీ. లోపు దూరం నుంచి బేషుగ్గా గ్రావిటీతో బాలాజీ రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి అనేకసార్లు బాలాజీ రిజర్వాయర్ గురించి చెబుతున్నారు. వచ్చిన చిక్కేమిటంటే స్థానికంగా పట్టించుకునేవారు లేరు. కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చి ఈ గందరగోళానికి తెర దింపేందుకు సిద్ధంగా లేరు!

# లడఖ్ పేర్లపై చైనా అక్కసు.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్

**లడఖ్‌లోని 28 ప్రాంతాలకు పేర్లు ఖరారు చేసిన కేంద్రం**

**భారత్ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన చైనా**

**లడఖ్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ**

**చైనా వాదనలతో వాస్తవాలు మారవని భారత్ ఘాటు జవాబు**



లడఖ్‌లోని 28 వ్యూహాత్మక ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పేర్లు ఖరారు చేయడంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్య చట్టవిరుద్ధమని చైనా ఆరోపించగా, భారత్ అత్యంత ఘాటుగా స్పందించింది. లడఖ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగమని, చైనా ఆరోపణలు ఈ వాస్తవాన్ని మార్చలేవని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, లడఖ్ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. శిఖరాలు, కనుమలు, జలవనరులతో సహా మొత్తం 28 ప్రదేశాలకు ప్రామాణిక పేర్లను నిర్ణయించి, వాటిని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లో చేర్చనున్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాలకు సంబంధించి స్పష్టమైన గుర్తింపు, అవగాహన పెరుగుతుందని విదేశాంగ శాఖ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. తన భౌగోళిక రికార్డులను పటిష్ఠం చేసుకునేందుకే భారత్ ఈ చర్యలు చేపట్టింది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ, భారత్ ఏకపక్షంగా ఏర్పాటు చేసిన 'కేంద్రపాలిత ప్రాంతం లడఖ్'ను తాము ఎన్నడూ గుర్తించలేదని వ్యాఖ్యానించారు. "భారత్ ప్రకటించిన ప్రామాణిక పేర్లను మేము వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్య చట్టవిరుద్ధం, చెల్లదు. చైనా–భారత్ సరిహద్దులోని పశ్చిమ సెక్టార్‌లోని ఆ ప్రాంతాలు ఎల్లప్పుడూ చైనా భూభాగాలే" అని ఆమె వాదించారు. చైనా వాదనలను భారత్ తీవ్రంగా ఖండించింది. "కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగం. ఈ సుస్థిర వాస్తవాన్ని చైనా ఎంతగా వ్యతిరేకించినా మార్చలేదు" అని విదేశాంగ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## జీవో 134 ఒక కుట్ర.. కక్ష సాధింపే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 134 రాజ్యాంగ విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్య అని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. ఈ అంశంపై అసెంబ్లీలో ఏకపక్షంగా చర్చ జరిగిందని ఆయన విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘిస్తోందని, చట్టం ముందు సమానత్వం అనే సూత్రాన్ని ఇది దెబ్బతీస్తోందని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ ఉత్తర్వుల జాబితాలో కేవలం బీఆర్ఎస్ నాయకుల భూములే ఉన్నాయని, ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు ముందే ప్రణాళిక వేసుకుని ఈ జీవోను తీసుకొచ్చారని విమర్శించారు.

సెప్టెంబర్ 7న ఉద్దేశపూర్వకంగానే తమ పార్టీ నేతలను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకున్నారని, చర్చలో పాల్గొనకుండా అసాధారణ రీతిలో సస్పెండ్ చేశారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు సమస్యలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమైనా, వారికి అవకాశం ఇవ్వలేదని వాపోయారు. భూవివాదాలను పరిశీలించే కమిటీ.. రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నేతల భూములపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు లేఖ రాసినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com